


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 139 | కర్నూలు | ఆదివారం జూన్ 15, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00



విలేకరులు కావలెను

శ్రీచక్ర




ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ.. డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ 9848334101 8333000509



Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖుల కీలక భేటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు సాయంత్రం 4 గంటలకు కలవనున్నారు. ఈ సమావేశంలో తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. మొదట ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ని కలిసి మాట్లాడుతారు. ఆ తర్వాత పవన్‌తో పాటు చంద్రబాబు నివాసానికి సినీ పెద్దలు వెళ్లనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా సీఎం చంద్రబాబుని కలిశారా అని సినీ ప్రముఖులను ఇటీవల పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. థియేటర్‌ల బంద్ అంశానికి సంబంధించి పవన్‌కల్యాణ్ సీరియస్ అయ్యారు.ఏపీలో థియేటర్‌ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి డీటెయిల్ రిపోర్ట్ ఇవ్వాలని సినిమాటోగ్రఫీశాఖ ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు రంగంలోకి దిగి పలు థియేటర్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లను సినీ ప్రముఖులు కలవనున్నారు. రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లయినా ఏపీలో అంతంత మాత్రంగానే సినీ ఇండస్ట్రీ ప్రభావం ఉంటుంది. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఉండటంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏమి కోరతారనే అంశంపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. చంద్రబాబు సూచన మేరకు సినీ ప్రముఖులకు మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ చేసి ఆహ్వానం పలికారు. ఈ భేటీకి మొత్తం 35 నుంచి 40 మంది సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సమావేశం అనంతరం ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ కానున్నారు.

## సైప్రస్, కెనడా, క్రొయేషియాలో మోదీ పర్యటన

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారంనాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియాలో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారం నాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు దైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు.ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.



## మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు



హైదరాబాద్, జూన్ 14: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారనే కేసులో ఇప్పటికే రెండుసార్లు ఆయనను సిట్ సుదీర్ఘంగా విచారించింది. ఈ క్రమంలో మరోసారి విచారణకు రావాల్సిందిగా సిట్ నోటీసులు పంపగా.. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ప్రభాకర్ రావు చేరుకున్నారు. అనంతరం సిట్ విచారణ మొదలైంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు అత్యంత కీలకంగా ఉన్నారు. ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకే పనిచేశామంటూ కిందస్థాయి సిబ్బంది ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతి రావు, భుజంగరావు కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో స్పష్టం చేశారు. గతంలో అరెస్ట్ అయిన నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ప్రభాకర్ రావును విచారించగా.. ఆయన పోలీసులకు సహకరించని పరిస్థితి. పోలీసులు అడుగుతున్న ప్రశ్నలకు ధాటవేసే ధోరణిలో వ్యవహరించినట్లు సమాచారం. గతంలో జరిగిన అంశాలు తనకు గుర్తు లేదంటూ విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు విచారించిన నిందితుల స్టేట్‌మెంట్‌ను ముందు ఉంచి ప్రభాకర్‌రావును విచారిస్తున్నారు సిట్ అధికారులు.సాధారణ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభాకర్ రావు రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఆ తరువాత నాలుగు గంటల వ్యవధిలోనే ఎస్ఐబీ కార్యాలయంలోని హార్డ్ డిస్క్‌లు మాయం అయ్యాయి. ప్రణీత్ రావు వీటన్నింటినీ కూడా ధ్వంసం చేసి మూసీలో పడేశారు. ఎవరి ఆదేశాల మేరకు ధ్వంసం చేశారని గతంలో ప్రణీత్ రావును విచారించగా ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ఇదంతా చేశానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే తాను ఎవరికీ ఆదేశాలు ఇవ్వలేదని ప్రభాకర్ రావు చెప్పుకొస్తున్నారు. ఆదేశాలు ఇస్తే అందుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలను చూపించాలంటూ పోలీసులకే ఎదురు ప్రశ్నలు వేస్తున్న పరిస్థితి. అంతేకాకుండా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక ప్రశ్నలు సంధించగా.. ఆయన మౌనం వహించినట్లు సమాచారం.ఈ క్రమంలో సిట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నలుగురు నిందితులను ఒకచోట చేర్చి విచారించి ప్రభాకర్ రావు నుంచి సమాధానాలు రాబట్టాలని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ప్రభాకర్ రావుతో పాటు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతిరావులను కూడా విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదం దురదృష్టకరం: పవన్



అమరావతి, జూన్ 14: శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరమన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని తెలిపారు. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఇటీవల కూర్మ గ్రామంలోని ఆధ్మాత్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు, పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.50 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలను సేకరించాయి. గతంలోనూ దుండుగులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని నిర్వాహకులు తెలిపారు.

## జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు పారిపోయారు



అమరావతి: గత జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు ఏపీ నుంచి పారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి ( విమర్శించారు. విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదని చెప్పారు. అమరావతిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కేవలం ఓ వ్యక్తికి బెయిల్ దొరికితేనే అంతా బాగున్నట్లుగా వైసీపీ నేతలు ప్రవర్తించటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఏడాది పాలనలో అమలు చేశామని ఉద్ఘాటించారు మంత్రి కొలుసు పార్థసారథి.తల్లికి వందనం పథకాన్ని ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. తల్లికి వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం అమలు చేశామని తెలిపారు. వైసీపీ అమ్మబడికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిందని.. పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష పార్టీ దేశంలో కేవలం వైసీపీనేనని విమర్శలు చేశారు. తల్లికి వందనంలో రూ. 2 వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని వైసీపీ నేతలు అన్నారని.. ఈ విషయంలో లోకేష్ సవాల్‌కి సిద్ధమా అంటే వారు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రూ. 34 వేల కోట్లు ఏడాదిలో పెన్షన్ కిందా ఇచ్చామని చెప్పారు. వైసీపీ హయాంలో ఏ పథకాలు ఇచ్చారో తెలుసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ. 1.04లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం రూ.64 వేలు మాత్రమే ఇచ్చారని.. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు.

## లోకేష్ విసిరిన చాలెంజ్ స్వీకరించే దమ్ము లేని వైసీపీ




అమరావతి, జూన్ 14: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి నిప్పులు చెరిగారు. శనివారం అమరావతిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకూ వైఎస్ జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వబోమని ఆమె కుండ బద్దలు కొట్టారు. రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దీనిని ఎవ్వరు విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు.మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్‌కు సిగ్గనిపించట్లేదా? అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్ల దాడి చేసి ఉంటే వైఎస్ జగన్ చుట్టూ ఎంత మంది మిగిలే వారో గుర్తుపెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత సూచించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా రైతుల పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చంటూ ఈ సందర్భంగా ఆమె వ్యంగ్యంగా పేర్కొన్నారు. పులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యేగా గుర్తుపెట్టుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె సూచించారు.కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. అమరావతి గురించి కొందరు వెధవలు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్థించటం సిగ్గు చేటు అంటు వ్యాఖ్యానించారు.

## అమరావతిలో మళ్లీ ఆందోళనలు..



అమరావతి, జూన్ 14: రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమరావతి ప్రాంత రైతులు డిమాండ్ చేశారు. అందుకోసం శనివారం రాజధాని అమరావతి ప్రాంతంలో రైతులు మరోసారి ఆందోళన బాట పట్టారు. ఆ క్రమంలో తుళ్లూరులో సాక్షి చానెల్ యాజమాని వైఎస్ జగన్, వైఎస్ భారతీలకు వ్యతిరేకంగా వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వీరిద్దరు వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సాక్షి చానెల్‌ను వెంటనే మూసివేయాలంటూ ఈ సందర్భంగా వారు ప్లకార్డులు ప్రదర్శించారు.మరోవైపు మందడం గ్రామంలోని రైతులు, మహిళలు రహదారిపై బైఠాయించారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణం రాజు, సజ్జల రామకృష్ణారెడ్డి క్షమాపణలు చెప్పే వరకూ ఈ ఆందోళనలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ై ఇలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. న్యాయస్థానం ఆయన బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ తరహా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని కూటమి సర్కార్‌కు ఆందోళనకా రులు సూచించారు. లేకుంటే వీరు మరింత రెచ్చిపోతారని.. శాంతి భద్రతల సమస్యలను సృష్టిస్తారని పేర్కొన్నారు.

## గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్



హైదరాబాద్, జూన్ 14: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్నారు మాజీ సీఎం. ఈ క్రమంలో ఆరోగ్య పరీక్షల కోసం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులు ఉన్నారు. నిన్ననే ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న గులాబీ బాస్ ఈరోజు మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు నందీనగర్ నివాసంలో కేసీఆర్ ఉండనున్నారు.ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు.

# సంపాదకీయం

## భారత్ రుద్రాస్త్ర, భార్గవాస్త్ర...

భారత సాయుధ దళాలు ఆధునిక యుద్ధ సాంకేతికతలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నాయి. ఇప్పటికే దేశీయంగా అనేక ఆయుధాలు రూపొందించుకోవడంతోపాటు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. ఇదే సమయంలో విదేశాల నుంచి కూడా అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. ఈ క్రమంలో నాగ్‌పూర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (రాఆంఒ) రూపొందించిన 'రుద్రాస్త్ర' అనే హైబ్రిడ్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ మానవ రహిత విమానం (యూఏవీ)2025, జూన్ 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించబడింది. దీనిని నిఘా, రక్షణ, గుర్తింపు, కచ్చితమైన దాడుల కోసం రూపొందించారు. ఇది భారత సైన్యానికి బహుముఖ సామర్థ్యాలను అందిస్తుంది. తాజా పరీక్ష భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికత అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది.రుద్రాస్త్ర యూఏవీ 50 కిలోమీటర్ల మిషన్ పరిధిలో అద్భుతమైన పనితీరును ప్రదర్శించింది, రియల్?టైమ్ వీడియో ఫీడ్‌ను స్థిరంగా అందించడంతోపాటు, సురక్షితంగా లాంచింగ్ పాయింట్‌కు తిరిగి వచ్చింది. లక్ష్యంపై చక్కర్లు కొట్టే సామర్థ్యంతో దీని మొత్తం పరిధి 170 కిలోమీటర్లకు చేరుకుంటుంది. ఇది 1.5 గంటల పాటు నిరంతరాయంగా గగనతలంలో ప్రయాణించగలదు. పరీక్ష సమయంలో, ఈ యూఏవీ యాంటీ?పర్సనల్ వార్‌హెడ్‌ను అత్యంత కచ్చితత్వంతో లక్ష్యంపై ప్రయోగించి, భూమికి సమీపంలో ఉన్నప్పుడు పేల్చడంలో విజయవంతమైంది. ఈ పరీక్ష భారత సైన్యం నిర్దేశించిన కఠిన ప్రమాణాలను అందుకుంది, ఈ రుద్రాస్త్ర బహుముఖ సామర్థ్యాలను నిరూపించింది.భారత్ డ్రోన్ యుద్ధ సాంకేతికతలో వేగంగా ముందుకు సాగుతోంది. రుద్రాస్త్రతోపాటు, సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ మరో కీలకమైన ఆయుధం, 'భార్గవాస్త్ర' అనే యాంటీ?డ్రోన్ వ్యవస్థను 2025 మే 13న ఒడిశాలోని సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించింది. ఈ వ్యవస్థ డ్రోన్ సమూహాలను నిష్క్రియం చేయడానికి మైక్రో?రాకెట్లను ఉపయోగిస్తుంది, ఇది ఆధునిక యుద్ధంలో డ్రోన్ బెదిరింపులను ఎదుర్కోవడానికి కీలకమైన సాధనంగా నిలుస్తుంది.డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రుస్తుం సిరీస్ డ్రోన్లను అభివృద్ధి చేస్తోంది, ఇవి మధ్యస్థ ఎత్తులో ఎక్కువ సమయం ప్రయాణించే సామర్థ్యంతో రూపొందించబడ్డాయి. ఇవి నిఘా, యుద్ధం సామగ్రి సరఫరా కోసం ఉపయోగపడతాయి. అదానీ డిఫెన్స్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వంటి ప్రముఖ సంస్థలు కూడా అధునాతన డ్రోన్ తయారీలో పాల్గొంటున్నాయి. ఇవి సరిహద్దు రక్షణ, యుద్ధ వ్యూహాలను మెరుగుపరుస్తున్నాయి.2025 మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో, ఇజ్రాయెల్ సాంకేతికత సహాయంతో బెంగళూరులోని ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్ రూపొందించిన స్కైస్ట్రైకర్ కామికేజ్ (ఆత్మాహుతి) డ్రోన్లను భారత సైన్యం విజయవంతంగా ఉపయోగించింది. ఈ డ్రోన్లు పాకిస్థాన్ రాడార్లు, కాన్వాయ్‌లు, ఇతర కీలక స్థావరాలను నాశనం చేశాయి. ఇది భారత్ డ్రోన్ యుద్ధ సామర్థ్యాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసింది.రుద్రాస్త్ర యూఏవీ, భార్గవాస్త్ర వంటి స్వదేశీ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో సాంకేతిక స్వావలంబన దిశగా దూసుకెళ్తున్నాయి. ఈ వ్యవస్థలు ఆధునిక యుద్ధంలో కీలకమైన డ్రోన్ బెదిరింపులను ఎదుర్కోవడంతోపాటు, నిఘా, కచ్చితమైన దాడులు, సరిహద్దు రక్షణలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి. ఆఖీఆ, ా ఆంఒ ఇతర సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ, భారత సైన్యాన్ని అత్యాధునిక యుద్ధ సామర్థ్యాలతో బలోపేతం చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో స్కైస్ట్రైకర్ డ్రోన్ల వినియోగం భారత్?ఇజ్రాయెల్ సాంకేతిక సహకారం ఫలితాలను ప్రదర్శించింది. ఈ విజయాలు భారత్‌ను డ్రోన్ యుద్ధ సాంకేతికతలో ప్రపంచ నాయకుడిగా నిలపడానికి దోహదపడతాయి. అయితే, ఈ సాంకేతికతలను మరింత సమర్థవంతంగా, స్థిరమైన ఉత్పత్తి, శిక్షణతో అమలు చేయడం భవిష్యత్తులో కీలకం.రుద్రాస్త్ర, భార్గవాస్త్ర, స్కైస్ట్రైకర్ వంటి డ్రోన్ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికత, అంతర్జాతీయ సహకార సమ్మేళనాన్ని సూచిస్తున్నాయి. ఈ పురోగతులు భారత సాయుధ దళాలను ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేస్తూ, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయి.

## విద్యతో పాటు నైతిక విలువలు కలిగి ఉండాలి...,

### శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నీలం. సురేంద్ర రెడ్డి



కోట జూన్ 14 (శ్రీ చక్ర): పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు విద్యను గ్రహించడమే కాకుండా విద్య తో పాటు నైతిక విలువలను కూడా కలిగి ఉండాలని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నీలం.సురేంద్ర రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ప్రజాశక్తితో నీలం.సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి కోట మండలం చెందోడు (విద్యానగర్ )పంచాయతీలో శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ప్రారంభించడం జరిగిందని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నీలం.సురేంద్ర రెడ్డి అన్నారు.శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటు చేసినప్పటి నుండి మరెంతో మంది విద్యార్థులు తమ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి పై చదువుల్లో విద్యను సాధించి ఉన్నత స్థాయిలో పలు రకాల ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారని గుర్తు చేశారు.శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే కరస్పాండెంట్ నీలం.సురేంద్ర రెడ్డి విద్యార్థులకు విద్యాభ్యాసాలు అందించడమే కాకుండా నూతనంగా ఉపాధ్యాయులుగా చేరే వారికి బోధించే శిక్షణా కార్యక్రమం వెసులబాటు కల్పించేవారు.ఉపాధ్యాయులుగా చేరేవారు బీఈడీ,డీఈడీ,తదితర లాంటి కోర్సులను పూర్తిచేసుకుని మొట్టమొదటగా శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చేరి ఉపాధ్యాయులుగా శిక్షణ పొందిన సందర్భాలు మరెన్నో ఉన్నాయి.శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ నీలం. సురేంద్ర రెడ్డి నూతనంగా జాయిన్ అయ్యే ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలను అందించి బోధించే అవకాశాలను కల్పించేవారు.అయితే విద్యార్థుల ఫీజుల విషయంలో పరిస్థితులను బట్టి వెసులుబాటు కల్పించేవారు.గత ఎన్నో సంవత్సరాల నుండి ఎలాంటి పార్ట్నర్షిప్ లేకుండా " ఒకే ఒక్కడు "గా పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో ఒంటరి పోరాటం చేసే వ్యక్తిగా పేరు పొందారు.పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ ఒకపక్క విద్యార్థులతో కలిసి మెలిసి ఉండి మరోపక్క విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా వినయంగా ఉంటూ మృదుస్వభావిగా మెలిగేవారు. విద్యార్థులకు కావలసిన మరెన్నో వసతులను పాఠశాలలో ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల ద్వారా ఉన్నతమైన విద్యా బోధనను అందించేవారు.ప్రతి విద్యార్థులు శక్తి,సామర్థ్యాలను పెంపొందించడానికి పాఠశాలలో నూతనమైన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల భవన నిర్మాణాన్ని అన్ని తరగతి గదులను,ఫ్యాన్లు సౌకర్యం,పలు రకాల ల్యాబ్ లు,క్వాలిఫికేషన్ లు ఉండే మంచి ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటాయని నీలం. సురేంద్ర రెడ్డి తెలిపారు.శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు ఒక కరస్పాండెంట్ గా కాకుండా ఆటూ విద్యార్థులతో ఇటూ తల్లిదండ్రులతో మరోవక్క పబ్లిక్ తో అభిమానంగా,ఆప్యాయంగా నడుచుకునేవారు.తమ ఊపిరి ఉన్నంతవరకు జీవితాంతం విద్యార్థులకు తమ పాఠశాల నుండి విద్యను అందించడమే తమ వ్యక్తిగత లక్ష్యం అన్నారు.

## శ్మశాన వాటికకు కంచె వేయద్దంటూ బైటాయింపు

### -ప్రశాంతతకు భంగ కలగకుండా కంచె ఏర్పాటు -జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య









మంత్రాలయం, జూన్ 14, (శ్రీచక్ర) : మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామంలో శ్మశాన వాటిక కంచె వెయ్యద్దని బీసీ సామాజిక మహిళలు యువకులు బైఠాయించారు. శనివారంసబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తహసీల్దార్ ఎస్ రవి డిఎస్పీ ఉపేంద్ర బాబు సిఐ రామాంజులు ఎస్సై శివాంజల్ లకు శ్మశాన విషయంలో ఏర్పడిన వివాద పరిష్కారానికి కంచె వేసేందుకు అధికారులకు గ్రామంలో భారీ పోలీసు బందోబస్తుతో విశ్వ హిందూ పరిషత్ నాయకులు ఉపేంద్ర రెడ్డి ని అరెస్ట్ చేసి నందవరం పోలీస్టేషన్ కు తరలించారు. పోలీసు బలగాలు ఎక్కడి వారిని అక్కడే నిలిపి ఇరువర్గాల వారికి ఇబ్బంది లేకుండా 0.47 సెంట్ల భూమికి కంచే వేయాలని ఉదయం 10 గంటల నుండి ప్రయత్నం చేశారు. అయితే కేవలం 20 నుంచి 25 అడుగుల వరకు మాత్రమే ఎస్సీ వర్గాల వారు ఉన్న ఇళ్ల వైపు కంచె వేయాలని లేదా అందరూ కలిసిమెలిసి గతంలో ఉన్న మాదిరిగానే ఉంటామని బిసి మహిళలు శ్మశానం చేరుకొని బైటాయించారు. ఎంత చెప్పినా ససేమిరా అనడంతో విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామం ప్రశాంతంగా ఉండాలనే ఉద్దేశంతో కంచె వేసే ప్రయత్నం చేస్తున్నామని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె మాటలను కూడా పెడచెవిన పెట్టారు. చివరికి మరో వర్గం తో మాట్లాడారు. వారు కూడా వేస్తే మొత్తానికి కంచె వేయాలని లేదంటే అలాగే వదలేయండి అంటూ చెప్పారు. మళ్లీ అదే విషయాన్ని బిసి ల వద్ద కూడా ప్రస్తావించగా ససేమిరా అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించడంతో అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి వెనుదిరిగారు. ఇప్పటికే గ్రామంలోని ఎస్సీ, బిసి వర్గానికి చెందిన ఇరు వర్గాల వారిపై కేసులు ఉన్నాయి.

## వింగ్స్ అఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం



తాడేపల్లిగూడెం జూన్ 14( ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా వింగ్స్ అఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, టీబీఆర్ గ్రూప్ చైర్మన్ టి. భోగేశ్వరావు , తాడేపల్లిగూడెం ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మి సరోజ,తాడేపల్లిగూడెం బీజేపీ ఇంచార్జి ఈతకోట తాతాజీ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్, తాడేపల్లిగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ఎం సోమరాజు, స్విఫ్ట్వంట్ సొల్యూషన్స్ సిఐఓ కొత్తూరు ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వలవల మల్లికార్జునరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింగ్స్ అఫ్ ఓల్డ్ స్టూడెంట్ విద్యార్థులు చేస్తున్న సేవ కార్యక్రమలు అభినందనీయమని, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించి రక్తం కావలసిన వారికి అందించడం బృహత్కరమైన కార్యమని ఆయన అన్నారు, మిగిలిన విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన వింగ్స్ అఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చిరివేళ్ళ సాయి మహంతీర్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలను వివరించారు, కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు అందరికి, రక్తదాతలకి. కృతజ్ఞతలు.తెలియచేసారు ఈ కార్యక్రమాన్ని సంస్థ సభ్యులు సెక్రటరీ సూర్య, ట్రెజరర్ గణేష్ పవన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వినయ్, స్వామి, సత్య శ్రీనివాస్, శ్రీనివాస్, వంశీ, నవీన్, సాయి, సంతోష్, చరణ్, విజయవంతంగా నిర్వహించారు.

## వైద్య సేవల వరకు ప్రత్యేక ప్రణాళికలు!

### పశు వైద్యా ధికారి వై. శ్రీకాంత్



, కందుకూర్ రూరల్ టి.నాగ బ్రహ్మం, మండలం లోని కోవూరు పశువైద్యశాల డాక్టర్ వై. శ్రీకాంత్ శనివారం బాధ్యతల నుచేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన బదిలీలలో భాగం గలింగసముద్రం మండలం లోని విఆర్ కోట వైద్యశాల నుంచి బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ ఎస్ . సుధాకర్ మాచవరం పశువైద్యశాలకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'తాను లింగసముద్రం విఆర్ కోట, కందుకూరుమండలనీ లోని మాచవరం, గుడ్లూరులో డాక్టర్ గా పనిచేసానని తెలియజేశారు. పశుపోశకుకులు అందరు తనకు గతంలో చాలా బాగా సహకరించారని ఇప్పుడు పశువైద్య సేవలు సిబ్బంది ద్వారా వారికీ చేరువచేస్తానని తెలిపారు. గోకులం షెడ్డులు, పశుగ్రాస ల సాగు, పశువులకు అంటువ్యాధులు రాకుండా ముందస్తు టీకాలు చేయించి, పశుపోశకులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాసట కొల్లేరు వాసులకు ఊరట






ఏలూరు జిల్లా జూన్ 14 ఏలూరు జిల్లా ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ బాసట కొల్లేరు వాసులకు ఊరట వివరాల్లోకి వెళితే ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నిరూపిస్తునారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి ఎంపీ మహేష్ కుమార్ సంకల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ బాసట ముందుకు సాగుతున్నారు. కొల్లేరు సమస్య పరిష్కారాన్ని కొలిక్కి తెచ్చేందుకు ఎంపీ మహేష్ కుమార్ అవిశ్రాంత ప్రయత్నం కొనసాగిస్తున్నారు. కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆచరణలో చూపించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఏలూరు ఎంపీగా పోటీ బరిలో నిలిచిన పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2024 ఏప్రిల్ 2న కైకలూరులో జరిగిన సభలో కొల్లేరు ప్రాంత వాసుల సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎంపీగా పుట్టా మహేష్ కుమార్ ఘన విజయం సాధించిన సందర్భంగా 2024 జూలై 14న కైకలూరులో జరిగిన అభినందన సభలో కొల్లేరు పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు మరోసారి పునరుద్ఘాటించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో 2025 జనవరి 25న కైకలూరు ట్రావెల్స్ బంగ్లాలో జరిగిన కొల్లేరు ప్రజల ఐక్యత సమావేశం సభలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 2025 ఫిబ్రవరి 4న కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ దేశ రాజధాని దిల్లీలో న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని 2025 ఫిబ్రవరి 07న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కొల్లేరు సమస్య పరిష్కారం పురోగతిపై 2025 ఫిబ్రవరి 17న ఏలూరు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. కొల్లేరు ప్రాంత ప్రజల భయాందోళన దృష్ట్యా జిల్లా ప్రజా ప్రతినిధులతో పాటు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రాజధాని అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో 2025 ఫిబ్రవరి 24న జరిగిన సమావేశంలో పాల్గొని పరిస్థితి వివరించారు. ఈ సమావేశంలో కొల్లేరు ప్రాంత వాసులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా రాబట్టారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా 2025 మార్చి 27న లోక్ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు ప్రాంత ప్రజల తరఫున తన గళం వినిపించారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు అభివృద్ధికి సహకరించాలని లోక్ సభ వేదికగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తదనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని సమర్పించిన నివేదిక ఆధారంగా సుప్రీంకోర్టు మూడు నెలలు గడువు ఇవ్వడంతో కొల్లేరు వాసులకు ఊరటనిచ్చింది. ఇదే విషయాన్ని 2025 ఏప్రిల్ 17న పత్రికా ప్రకటన ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలియజేశారు.అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల నేపథ్యంలో సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. అధికారుల సమాచారం మేరకు సోమవారం సీఈసీ ప్రతినిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం కానున్నారు. మంగళ, బుధవారాల్లో కొల్లేరు ప్రాంతంలో పర్యటించి నాలుగు అంశాలపై పరిశీలన జరపనున్నారు. సీఈసీ ప్రతినిధుల పర్యటన నేపథ్యంలో కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశువుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని కోరుతూ సమర్పించడానికి అవసరమైన సమగ్ర నివేదికను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సిద్ధం చేయించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా ఈ నివేదికలను సీఈసీ ప్రతినిధులకు సమర్పించనున్నారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు. తమ సమస్యను ఆలకించడమే కాకుండా పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పర్యవేక్షిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పై కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# చంద్రబాబు ఏడాది పాలన చీకటి రోజులు

**రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అరాచకం**
**హామీల పేరుతో 5కోట్ల మంది ప్రజలకు వెన్నుపోటు**
**వైయస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి**



కర్నూలు, జూన్ 14(శ్రీచక్ర): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్‌సీపీ పుస్తక ఆవిష్కరణ పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్యతో కలిసి కాటసాని రాంభూపాల్ రెడ్డిశనివారం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాటసాని మాట్లాడుతా కూటమి పాలనను ప్రజలు వైయస్ జగన్ ఏడాది పాలనతో పోల్చి చూస్తున్నారు. వైయస్ జగన్ అంటే నమ్మకం. చంద్రబాబు అంటే మోసం, వైయస్ఆర్‌సిపీ ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మించిందన్నారు. చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైందని విమర్శించారు. ఏడాది విధ్వంసకర పాలనకు ఈ పుస్తకం అద్దం పడుతోందని, వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకం ఉంచుతాం అని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఏడాది కిందట ఏర్పడిన కూటమి ప్రభుత్వం తన పాలనతో ప్రజలకు చీకటి రోజులను మిగిల్చిందని వైయస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్‌లు రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని సృష్టించారని కాటసాని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, అనుబంధం విభాగాల జిల్లా మరియు నియోజకవర్గ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తి సంతృప్తి

**నలుగురు పిల్లలు ఉన్నవారికి తల్లికి వందనం డబ్బులు అందాయి**
**సమస్యలు తెలుసుకునేందుకే వార్డు పర్యటన :రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



కర్నూలు, జూన్ 14 (శ్రీచక్ర): క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వార్డు పర్యటన చేపట్టినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ తెలిపారు. శనివారం నగరంలోని ధర్మపేటలో మంత్రి టీజీ భరత్ వార్డు పర్యటన చేపట్టారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతోపాటు వెంటనే అక్కడ ఉన్న మున్సిపల్ అధికారులకు వీటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు తెలుస్తాయని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అధికారులను వెంటబెట్టుకుని అవకాశం ఉన్నప్పుడల్లా నగరంలో పర్యటిస్తున్నానని చెప్పారు. మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాల సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇళ్ల పట్టాల సమస్యలపై తగిన విధంగా ముందుకు వెళతామన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తిగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు మంత్రి తెలిపారు. ముగ్గురు, నలుగురు పిల్లలు ఉన్నవారికి అందరికి తల్లికి వందనం డబ్బులు అందాయని మహిళలు చెప్పారని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి విజన్‌లో భాగంగా నగరాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వార్డు ఇన్చార్జీలు, అధికారులు, బూత్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.

# బస్టాండ్ ను తనిఖీ చేసిన కడప జోనల్ చైర్మన్ పోల నాగరాజు

మంత్రాలయం, జూన్ 14,(శ్రీచక్ర) : మంత్రాలయంలోని ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ పోల నాగరాజు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో సమస్యలను, ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్ల ఆధునీకరణకు నిధులు 8 లక్షలు నిధులు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. వివిధ ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు వంటి విషయాల పై ఆరా తీశారు. కర్ణాటక రాష్ట్ర బస్సులు అధిక సర్వీసులు ఉండడం వల్ల ఏపికి ఆదాయం లేకుండా పోతుందని బెంగళూరు, హైదరాబాద్, పంచముఖి, తుంగభద్ర, ఎమ్మిగనూరు, మాధవరం మీదుగా ఆదోని, ఉరుకుంద ప్రాంతాలకు బస్ సౌకర్యాలు పెంచాలని, బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి ఆదేశించారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులతో చర్చించి ప్రయాణీకులకు అవసరమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట కర్నూలు డి పి టి ఈ టి శ్రీనివాసులు, సిఎంఈ హరినాథ్ బాబు, ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు, ఏపీడి ఎడిసి రాజశేఖర్, డి పి టి ఓ చలపతి తదితరులు ఉన్నారు. బస్టాండ్ ను ఆధునికీకరణతో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.



# జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం

**పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్**









కర్నూలు, జూన్ 14 (శ్రీచక్ర): రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లా కు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విధ్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు.శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్ష అభియాన్ ( రూసా ) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన నేను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ నాకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని , రాజకీయాల్లో కూడా బాగానే రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజును ఉద్దేశించి లెక్చరర్ గా అనుభవం ఉన్న మీరు ఈ కాలేజీ విద్యార్థులకు లెక్చరర్ గా మరియు మెంబర్ అఫ్ పార్లమెంట్ గా ఉన్న మీ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకోవాలని మంత్రి కోరారు .2018 వ సంవత్సరం లో మొదలుపెట్టిన ఈ భవనాలను రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణ పనులని కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు .గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు. జిల్లాలో పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రిగా నేను తీసుకుంటున్నానని , కావున విద్యార్థులు మీరు చదివిన , చదువుతున్న డిగ్రీలతో పాటు అదనంగా ఉద్యోగం సాధించటానికి అవసరమైన విజ్ఞానాన్ని సమపార్జించు కోవాలని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సంక్షేమం కొరకు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు నిర్ణయాలు తీసుకుంటూ ఉండదని తెలిపారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మించే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కర్నూలు పాతబస్తీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కావున స్థానిక ప్రజలు రోడ్లు వెడల్పు చేయటానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థలాలను చూపించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు. ఉస్మానియా కాలేజీ తో నాకు చాలా అనుబంధం ఉన్నదని ఎంపీ తెలుపుతూ తాను 1994- 96 సంవత్సరాల లో ఎంఎస్సీ, బీఈడీ పరీక్షలు ఈ కళాశాలలోనే రాయడం జరిగిందని తెలియజేశారు .ఈ కళాశాల విద్యార్థి ఆయన మంత్రి భరత్ ఈ కళాశాల లో అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కాలేజీ లో వాకింగ్ ట్రాక్ కు చర్యలు తీసుకుంటామని అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్లు మాట్లాడుతూ... 1992 బ్యాచ్ ఉస్మానియా కాలేజీ విద్యార్థి అయిన టిజి .భరత్ మంత్రిగా కళాశాలకు రావడం అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి టి జీ .భరత్ మరియు ఎంపీ బస్తిపాటి నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీమతి ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని,కార్పొరేటర్ పరమేష్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, జూన్ 14 (శ్రీచక్ర): రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో వైద ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాత దినోత్సవం నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 14 వ తేదీన ప్రపంచ రక్త దాత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. అన్ని దానాల కంటే ప్రాణాలను నిలిపే రక్తదానం చాలా గొప్పదన్నారు.. రక్తదానం చేసిన వ్యక్తులను జూన్14 వ తేదీన ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సన్మానం చేసుకుంటామన్నారు. అదే విధంగా వారి సేవలకు కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిదన్నారు...ప్రపంచ రక్తదాతల దినోత్సవం థీమ్ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుందని, తమకు తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే నిస్వార్థ వ్యక్తులకు గుర్తింపుగా, ఈ సంవత్సరం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం" అనే థీమ్ తో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం 5 కోట్ల మందికి రక్తం అవసరం ఉందన్నారు. బ్లడ్ డొనేషన్ కేంద్రాల ద్వారా కేవలం 3.5 కోట్లు మాత్రమే డొనేట్ అవుతుందన్నారు.. ఇంకా 1.5 కోట్లు కొరత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 6.5 లక్షల మందికి రక్తం అవసరం ఉంటే కేవలం 4 లక్షలు మాత్రమే డొనేట్ అవుతుందన్నారు.. కర్నూలు జిల్లాలో 45 వేలు అవసరం ఉంటే 35 వేల మాత్రమే డొనేట్ అవుతుందన్నారు.. ఆ కొరత ఉండడంతో రక్తం అత్యవసరం ఉండే వారు రక్తం దొరకక మరణించే అవకాశం ఉంటుందన్నారు..రక్తదానం చేయడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల్లో రక్తదానం మీద అవగాహన కల్పించి రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు.. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి కలెక్టర్ జిల్లా సర్టిఫికెట్ లు అందచేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా కేజీ గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి,మాజీ చైర్మన్ శ్రీనివాసులు,కమిటీ మెంబర్లు,శ్రీమతి అరుణ, మధుసూదన, ప్రభాకర్ రెడ్డి,నరసింహ,భీమా శంకర్ రెడ్డి, ఎం జె.బాబురాజు,కె.వి సుబ్బారెడ్డి, మీనాక్షి,సెక్రటరీ వెంకట కృష్ణుడు,మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు..

# మదర్సాలపై కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

**రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్**





కర్నూలు, జూన్ 14(శ్రీచక్ర): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మదర్సాలు, మసీదుల అభివృద్ధికి కృషి చేస్తోందని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని రోజా వీధిలోని మదర్సా వద్ద రోజా మసీదు ప్రపోజ్డ్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రోజా వీధిలో ఉన్న మదర్సాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. మదర్సా నిర్వహణ గురించి ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్క వ్యవస్థను క్రమపద్ధతిలో గాడిలో పెడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే రోజా వీధిలోని మదర్సా ద్వారా ఆదాయం పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విషయంపై ఇప్పటికే వక్ఫ్ బోర్డు అధికారులను సంప్రదించి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. మదర్సా ద్వారా వచ్చే ఆదాయాన్ని రోజా మసీదు నిర్వహణకు ఉపయోగించాలన్న ఆలోచనలో ఉన్నామన్నారు. ఎందుకంటే ప్రతి నెలా రోజా మసీదు నిర్వహణకు రూ. 20 వేల నుండి రూ.25వేల దాకా ఖర్చవుతుందన్నారు. మసీదుకు వచ్చే ఆదాయం కంటే ఖర్చు అధికంగా ఉందని పేర్కొన్నారు. మదర్సాను ఇప్పుడు ప్రతి రోజూ ఒక గంటసేపు ట్యూషన్ చెప్పే సమయానికి మాత్రమే ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. సమీప ప్రాంతంలోనే మరొక మదర్సా కూడా ఉన్నట్లు తెలిపారు. రెండు మదర్సాలు దగ్గరగా ఉండటం వల్ల ఈ మదర్సా ఎక్కువగా ఉపయోగపడటం లేదన్నారు. ఇక్కడకు వచ్చే 15 మంది విద్యార్థులు రోజా మసీదులో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో దీని ద్వారా ఆదాయం వచ్చేలా చేసి.. వచ్చే డబ్బును రోజా మసీదు నిర్వహణకు ఉపయోగించుకుంటే ఎంతో మేలు జరుగుతుందన్నారు. అయితే కొందరు గిట్టని వ్యక్తులు దీనిపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అనుచరులు మదర్సాలను కబ్జా చేస్తున్నారని తప్పుడు సందేశాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. మంత్రి టి.జి భరత్ మదర్సాలు, మసీదుల అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. వక్ఫ్ బోర్డు భూములు కబ్జాకు గురవ్వకుండా ఆయన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ ప్రజలను కోరారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం- ట్రాఫిక్ పై ప్రజలకు అవగాహన సమావేశాలు



కర్నూలు, జూన్ 14(శ్రీచక్ర): ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



# హసన్ బాధలో యోగాంధ్ర ట్రైల్ రన్

## నేడు చేయూత సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ బీమా**



రామచంద్రపురం, జూన్,14(శ్రీచక్ర)రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో విభిన్న సేవా కార్యక్రమాలలో విశిష్ఠ సేవలు అందిస్తున్న చేయూత సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బిసి, ఓబీసీ ఉద్యోగుల సంఘం సహకారంతో ఈ నెల 15 న ఉదయం 9 గంటల నుంచి రామచంద్రపురంలోని బలుసు కళ్యాణమండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అనంతరం తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారుల చదువు నిమిత్తం దత్తత కార్యక్రమం, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న 40 మంది చిన్నారులకు పౌష్టిక ఆహార కిట్స్ పంపిణీ జరుగుతుంది. ముఖ్యంగా ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ సుభాష్ చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ముగ్గురు ప్రాణాలను కాపాడటమే కాకుండా మీ యొక్క ఆరోగ్య భద్రతను కూడా కాపాడు కోవాలని ఈ సందర్భంగా మంత్రి కార్యాలయం పేర్కొంది. మరిన్ని వివరాల కోసం-86397 27476 నెంబర్ లో సంప్రదించాలని కోరింది.

## శ్రీ భీమేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ కు 51 వేల116 విరాళం.



రామచంద్రపురం, జూన్ 14 (శ్రీచక్ర)దక్షిణ కాశీ గా విరాజిల్లుతున్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి అన్నదానం ట్రస్ట్ కు భక్తులు 51 వేల 116 రూపాయలు విరాళం అందజేశారు ఈ మేరకు శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి వాస్తవ్యులు శ్రీపాద లక్ష్మీ నరసింహ మూర్తి శ్రీ ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్ కు దివంగత శ్రీపాద కామశాస్త్రి సూర్యకాంతం పేరు మీద 51,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చండీ హోమదారులు జుత్తుక చిన్నా , పారాయణ దారులు మేడవరపు శ్రీరామ్ శర్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ఈదా రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు.




భీమవరం జూన్ 14( శ్రీచక్ర )ఈది ఫౌండేషన్ సభ్యులు ఈది రాజశేఖర్ జన్మదిననీ సందర్భంగాఫౌండేషన్ చైర్మన్ ఈది రవికుమార్ ఆధ్వర్యంలో భీమవరం తాడేరు లోని జద్దు బ్రహ్మాజీరావు సూర్యకాంతం వృద్ధాశ్రమంలో 80 మంది వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. నిర్వాహకులు కె.రవికుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను హంగులు ఆర్భాటాలతో కాకుండా ఇటువంటి ఆశ్రమాలలో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేటి లాజర్, వర్ధనపు మోషే, సాయి ఫ్రెండ్స్ , యువరాజు ఫ్రెండ్స్, చిరు ఫ్రెండ్స్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విప్ గ్రోప్ సభ్యులు ఆధ్వర్యంలో....ప్రతి నెల రెండవ శనివారం అన్నదానం..,

కోట జూన్ 14 (శ్రీచక్ర) : 2018 ఫిభ్రవరి నుండి ప్రతి నెల రెండో శనివారం అన్నదానం కార్యక్రమంను నిర్వహిస్తున్నామని విప్ గ్రోప్ విద్యానగర్ సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట క్రాస్ రోడ్డు వద్ద ఆయా గ్రోప్ సభ్యులు,చైతన్య మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేసి ఆదుకోవాలని తెలియజేశారు.ఈ నేపథ్యంలో కోట మండలం గూడలి పంచాయతీకి, విద్యానగర్ కు చెందిన పలువురు యువత ఓ విప్ గ్రోప్ ను క్రియేట్ చేసి పేదలు,బిక్షగాళ్లు,అనాధులకు వారి స్వంత నిధులుతో అన్నదానం చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆకలిని తీర్చాలనే సదుద్దేశంతో ప్రతి నెల రెండవ శనివారం అన్నదానం కార్యక్రమంను ఏర్పాటు చేశామన్నారు.ఈ మేరకు శనివారం అక్కడక్కడా ఉండే పలువురు అనాధులకు,బిక్షగాళ్ళకు,నిరుపేదలకు అన్నం పొట్లాలును అందజేయడం జరిగిందని విప్ గ్రోప్ సభ్యులు చెప్పారు. ఈ గ్రోప్ సభ్యులు గోపి,సిద్దేశ్వర రావు, జ్యోతి ప్రసాద్,శివకుమార్,బాలు, కొండయ్య,శ్రీకాంత్ రెడ్డి,జనార్దన్, హేమంత్ రెడ్డి,శ్రీహరి,చైతన్య,సాయి రెడ్డి, వాసుదేవ్,సురేష్ రెడ్డి,ప్రసన్న కుమార్,శ్రీను లు ఉన్నారు



## ప్రతినిత్యం యోగని దినచర్యగా అలవర్చుకోవాలి: సర్పంచ్ సతీష్ రావు పిలుపు

రామచంద్రపురం, జూన్ 14(శ్రీచక్ర) ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేయుచున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా హసన్ బాధ గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో శనివారం యోగాంధ్ర ట్రైయల్ రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ఆరు వేదికలు ఏర్పాటు చేసి విజయవంతం చేశారు ,సచివాలయం సిబ్బంది గ్రామస్థులచే యోగా చేయించగా, మెడిటేషన్ టీచర్ యర్రంశెట్టి మంగా రత్నం వారిచే మెడిటేషన్ పై అవగాహన కల్పించారు.యోగా శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతిరోజు యోగా చేయటం ప్రజలందరికీ దినచర్యలో భాగం కావాలని ఈసంధర్బంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పిలుపునిచ్చారు, అనంతరం గ్రామంలో యోగాంధ్ర అవగాహన ర్యాలీ, నిర్వహించి గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటి ఉన్నారు, కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ, రెవిన్యూ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్,జెడ్పీపి హై స్కూల్ విద్యార్థులు,డ్వాక్రా సిబ్బంది,మహిళలు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










## హసన్ బాధలో మొక్కలు నాటించిన సర్పంచ్ సతీష్ రావు





రామచంద్రాపురం, జూన్ 14( శ్రీచక్ర)వికసిత భారత అమృత కాలం,సుపరిపాల, సేవ, పేదల సంక్షేమానికి 11 సంవత్సరములు, కార్యక్రమంలో భాగంగా శనివారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో ఆరు ప్రాంతాలలో గ్రామస్థులచే యోగా, మెడిటేషన్ చేయించి, గ్రామ వీధులలో సమావేశాలు నిర్వహించి 11 ఏళ్ల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం,వికసిత భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అదేవిధంగా గ్రామస్థులచే సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో దగ్గరుండి మొక్కలను నాటించారు. వికారం కార్యక్రమంలో పలువురు బిజెపి శ్రేణులు,గ్రామస్తులు పాల్గొన్నారు.


## మున్సిపాలిటీ ఇంజినీరింగ్ కార్మికులకు పీ డీ ఎస్ యూ మద్దత్తు .27 రోజుకు చేరిన కార్మికులు సమ్మె.






రామచంద్రపురం , జూన్ 14 (శ్రీచక్ర)రామచంద్రపురం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గత 27 రోజులు నుండి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ కు పీ డీ ఎస్ యూ విద్యార్థి సంఘం తమ మద్దతు ప్రకటించింది. ఈమేరకు శనివారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీ డీ ఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, పీ.డీ.ఎస్.యూ నాయకులుకె . సురేష్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14వేల మంది మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు గత 27 రోజులు నుండి సమ్మె చేస్తున్నారని మున్సిపాలిటీలో అత్యవసర విభాగమైన నీటి సరఫరా ,వీధి దీపాల కార్మికులు కనీస వేతనం టెక్నికల్ కార్మికులకు 15 వేల రూపాయలు నుండి 29,200 వేల రూపాయలు నుండి పెంచాలని, నాన్ టెక్నికల్ కార్మికులకు 24,500 రూపాయలకు పెంచాలని, 15 సంవత్సరాలు పైబడిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికునికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రెషియా, కుటుంబం లో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, దీర్ఘకాలిక జబ్బులకు గురైన వారికి మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని, పెంచిన 10 గంటల పని దినాన్ని రద్దు చేయాలని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు 27 రోజులు నుండి సమ్మె చేస్తున్నా సమ్మె పరిష్కరించకపోవడం సిగ్గుచేటన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జి. ఎస్. శ్రీనివాస రావు, వి. శ్రీనివాస్. జి. ప్రసాద్, బి. రాజు, ఎమ్. భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం జూన్ 14 (శ్రీచక్ర) ×స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించి ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.×శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎంటర్ పెన్యూర్ యాక్షన్ ప్లాన్ ( ఈ ఏపీ ) అమలుపై మెప్మా అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యానికి అనువైన యూనిట్ల స్థాపించి ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు కొత్తగా బ్యాంకు లింకేజీ ద్వారా జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఉన్న యూనిట్ లను విస్తరించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. రేపిడో బైక్స్, తృప్తి క్యాంటీన్లు, అమృత మిత్ర, టూరిజం సర్వీసెస్ ఏర్పాటుకు కొత్తగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఎంటర్ పెన్యూర్ యాక్షన్ ప్లాన్ నూరు శాతం అమలు చేసి లక్ష్యసాధనకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించా లన్నారు. ఈ గూగుల్ మీట్లో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రియంవద, ఏవో హెబ్సిబా, జీవనోపాధి నిపుణులు సిహెచ్. నానిబాబు, జిల్లాలోని మున్సిపల్ కార్యాలయాల సిటీ మిషన్ మేనేజర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను ప్రగతి బాటలో నడిపిస్తున్న శ్రీ ప్రగతి విద్యా సంస్థల కరస్పాండెంట్ పసుపులేటి..,

**బాల,బాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి ఏర్పాటు..,**
**ఇంజనీరింగ్ లో సమానంగా ఉద్యోగ అవకాశాలు గల డిగ్రీ కోర్సులు ఏర్పాటు..,**
**అధునాతన కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం..,**
**ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కొరకు ఎన్ఎస్ఎస్,ఎన్ సి సి సౌకర్యం..,**

కోట జూన్ 14 (శ్రీచక్ర) : తీర ప్రాంత గ్రామాల నుండి కళాశాలకు విచ్చేసిన విద్యార్థులను ప్రగతి బాటలో నడిపిస్తున్న శ్రీ ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ పసుపులేటి.కిషోర్ అని చెప్పవచ్చు.గత కొన్ని సంవత్సరాల నుండి తీర ప్రాంత గ్రామాల నుండి పాఠశాల,కళాశాలలో చేరిన విద్యార్థినీ,విద్యార్థులకు విద్యతో తో పాటు క్రమశిక్షణ,మంచి నడవడిక, సత్ప్రవర్తన,తదితర లాంటి అన్ని రంగాల్లో నైపుణ్యత కలిగే విధంగా తీర్చిదిద్దడానికి శ్రీ ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ పసుపులేటి.కిషోర్ నిరంతరం కృషి చేయడంలో ముందుంటాడని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్తున్నారు.ఈ నేపథ్యంలో కోట మండలంలోని కోట పట్టణంలో శ్రీ ప్రగతి విద్యాసంస్థల్లో భాగంగా మొదటగా పాఠశాలను నిర్మించి మరెంతో మంది విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడంలో మంచి పేరును సంపాదించుకున్న పరిస్థితులు నెలకొన్నాయి.దీంతో కోట,వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలో ఉన్న విద్యార్థినీ,విద్యార్థులు శ్రీ ప్రగతి విద్యాసంస్థల్లో అనేక మంది విద్యార్థులు చేరడానికి ఆసక్తిని కనబరుచుతున్నారు. అంతేకాకుండా అనంతరం కళాశాలను కూడా నిర్మించడం జరిగింది.కళాశాలను ప్రారంభించిన తర్వాత శ్రీ ప్రగతి పాఠశాలలో చదివిన విద్యార్థులే కాకుండా మిగతా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు కూడా శ్రీ ప్రగతి కళాశాలలో జాయిన్ అవ్వడానికి ఇష్టపడుతున్నారు.అయితే శ్రీ ప్రగతి కళాశాలలో ప్రత్యేకత ఏమిటంటే శ్రీ ప్రగతి కళాశాల కరస్పాండెంట్ పసుపులేటి. కిషోర్ ప్రతి విద్యార్థి మీద నిఘా పెట్టి విద్యార్థుల్లో లోపాలు ఉన్న యడల అలాంటి విద్యార్థులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ అందజేసి ఆ విద్యార్థులు సత్ప్రవర్తనలో మార్పు తీసుకుని వచ్చే ప్రక్రియను కొనసాగిస్తున్నారు .దీనితో చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీ ప్రగతి విద్యాసంస్థల్లో చేర్చడానికి వెనకాడడం లేదు.అదేవిధంగా శ్రీ ప్రగతి విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులుగా ఉన్నవారికి తరచుగా మీటింగ్ లు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థి యొక్క స్థితిగతులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలని చెప్తుండేవారు.ప్రతి విద్యార్థికి విద్యా, సామర్థ్యాలు పెంపొందించడానికి ప్రత్యేకమైన కాంపిటేటివ్ పోటీలను నిర్వహించడమే కాకుండా పలు రకాల సాంస్కృతిక పోటీలు,క్రీడా పోటీలు, డ్రాయింగ్,వ్యాసరచన ,తదితర లాంటి ప్రత్యేకమైన నైపుణ్యాలు సాధించడానికి పలు రకాల పోటీలు ఏర్పాటు చేస్తుండేవారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 2024-25 సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు షైనింగ్ స్టార్ట్స్ అవార్డ్స్ ఇవ్వడం జరిగిందని శ్రీ ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ పసుపులేటి.కిషోర్ తెలిపారు.శ్రీ ప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి సాత్విక్,జి. అక్షిత,ఎమ్.రిత్విక్ శ్రీ కృష్ణ లు ఎంపికయ్యారు.ఇటీవలన పదవ తరగతి పరీక్షల్లో ఫస్ట్ ర్యాంక్ 588,సెకండ్ ర్యాంక్ 587 థర్డ్ ర్యాంక్ 584,మిగతా విద్యార్థులు కూడా 500 మార్కులు పైగా సాధించారు.ఈ పాఠశాలలో లీడ్ కర్రికులంలో డిజిటల్ క్లాస్ రూమ్ లు, మ్యాచ్ స్పీడ్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహణ,అభ్యాస ఆధ్వర్యంలో ఐఐటి,నీట్,తదితర లాంటి క్లాసుల నిర్వహణ,కరాటే ఆర్చరీ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా మార్చి 2025 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులను శ్రీ ప్రగతి విద్యార్థులు సాధించారు. వై. ఆశ్రిత సీనియర్ బైపీసీలో 986 మార్కులు ,సీనియర్ ఎంపీసీలో ఎమ్. సుమ980 మార్కులు, జూనియర్ ఇంటర్మీడియట్లో పి. సాయి జశ్విత జూనియర్ ఎం కావ్య శ్రీ 4 6 3 మార్కులు,పి.వాసవి 463 మార్కులు అత్యుత్తమ మార్కులు సాధించారు.



# స్పోర్ట్స్ న్యూస్

# గాయం బాధపెడుతున్నా.. జట్టు విజయం కోసం పోరాడుతున్న కెప్టెన్



లండన్: ఒక జట్టు కెప్టెన్ అంటే.. అందరి బాధ్యతలను తన భుజంపై వేసుకొని ఆ జట్టును ముందుకు తీసుకువెళ్లాలి. ప్రతీ ఒక్కరి కష్టాలను తన కష్టంగా భావించాలి. అతనికి ఎంతటి ఇబ్బంది కలిగిన జట్టును విజయతీరాలకు చేర్చేందుకు పోరాడాలి. అలాంటి లక్షణాలన్ని సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమాలో పుష్కలంగా కనిపిస్తున్నాయి. డబ్ల్యూటిసి ఫైనల్స్‌తో భాగంగా డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియాతో సౌతాఫ్రికా తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్ వరకూ ఆసీస్ ఆధిపత్యం కనిపించింది. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో అటు బౌలింగ్‌లో ఆసీస్‌ని కట్టడి చేశాడు.ఆ తర్వాత 282 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రోటీస్ రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఎయిడెన్ మార్క్‌రమ్‌తో కలిసి బావుమా మంచి భాగస్వామ్యాన్ని జత చేశాడు. బావుమాకి బ్యాటింగ్ వచ్చిన కొంత సమయానికే లైఫ్ వచ్చింది. అతను ఇచ్చిన ఈజీ క్యాచ్‌ని స్టీవ్ స్మిత్ చేజార్చాడు. ఆ తర్వాత బావుమా ఎడమ కాలి కండరాలు పట్టేశాయి. మైదానంలో ఫిజియో వచ్చి అతనికి వైద్యం కూడా అందించాడు. అందరూ అతను రిటైర్ హర్ట్‌గా వెనుదిరుగుతాడని భావించారు. కానీ, బావుమా పట్టు వదలకుండా బ్యాటింగ్ చేసి ఈ ఇన్నింగ్స్‌లో అర్థశతకం సాధించాడు. మార్క్‌రం కూడా శతకం సాధించడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి సౌతాఫ్రికా 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 213 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించేందుకు సఫారీలకు మరో 69 పరుగులు కావాలి.

# ఆల్‌టైమ్ టెస్ట్ ఎలెవన్.. రోహిత్, కోహ్లీకి నో ఛాన్స్!

న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఆస్ట్రేలియా మాజీ ఓపెన్ మాథ్యూ హెడెన్ 21వ శతాబ్దపు ఆల్‌టైమ్ టెస్ట్ ఎలెవెన్‌ను ప్రకటించారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్ నేపథ్యంలో ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో ఛానెల్ వేదికగా జరిగిన షోలో.. ఈ ఇద్దరు ఆటగాళ్లు అత్యుత్తమ టెస్ట్ ఎలెవన్‌ను ఎంపిక చేశారు.కేన్ విలియమ్సన్ ఎంపిక చేసిన 21వ శతాబ్దపు ఆల్‌టైమ్ ఎలెవన్‌లో భారత్ నుంచి ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే అవకాశం దక్కింది. మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌తో పాటు క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీలకు కేన్ విలియమ్సన్ అవకాశం ఇచ్చాడు. ఆశ్చర్యకరంగా తన ఫ్రెండ్ విరాట్ కోహ్లీతో పాటు రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రాలకు కేన్ మామ చోటివ్వలేదు.సెహ్వాగ్‌తో పాటు మాథ్యూ హెడెన్‌లను ఓపెనర్లుగా పేర్కొన్న కేన్ మామ.. రికీ పాంటి, సచిన్ టెండూల్కర్, స్టీవ్ స్మిత్, ఏబీ డివిలియర్స్‌లను మిడిలార్డర్ బ్యాటర్లుగా ఎంపిక చేశాడు.



మహేంద్ర సింగ్ ధోనీని కీపర్‌గా పేర్కొన్నకేన్ మామ.. పేసర్లుగా డేల్ స్టెయిన్, షోయబ్ అక్తర్, గ్లేన్ మెక్‌గ్రాత్‌లను ఎంపిక చేశాడు. ఏకైక స్పిన్నర్‌గా ముత్తయ్య మురళీధరన్‌కు అవకాశం ఇచ్చాడు. తన జట్టుకు రికీ పాంటింగ్‌ను కెప్టెన్ చేశాడు.మరోవైపు మాథ్యూ హెడెన్.. భారత్ నుంచి ఇద్దరు ఆటగాళ్లకే చోటిచ్చాడు. విరాట్ కోహ్లీ, వీవీఎస్ లక్ష్మణ్‌లను మాత్రమే తను అత్యుత్తమ జట్టులోకి తీసుకున్నాడు. ఓపెనర్లు అలిస్టర్ కుక్, డేవిడ్ వార్నర్‌లను ఎంపిక చేసిన మాథ్యూ హెడెన్, జాక్వస్ కల్లీస్, బ్రియాన్ లారా, విరాట్ కోహ్లీ, వీవీఎస్ లక్ష్మణ్‌లను మిడిలార్డర్ బ్యాటర్లుగా ఎంపిక చేశాడు. వికెట్ కీపర్‌గా ఆడమ్ గిల్‌క్రిస్ట్‌ను ఎంచుకున్న హెడెన్.. ప్యాట్ కమిన్స్, బ్రెట్‌లీ,జేమ్స్ అండర్సన్‌లను పేసర్లుగా ఎంపిక చేశాడు. ఏకైక స్పిన్నర్‌గా ఆస్ట్రేలియా దివంగత స్పిన్నర్ షేన్ వార్న్‌కు అవకాశం కల్పించాడు.మాథ్యూ హెడెన్, వీరేంద్ర సెహ్వాగ్, రికీ పాంటింగ్(కెప్టెన్), సచిన్ టెండూల్కర్, స్టీవ్ స్మిత్, ఏబీ డివిలియర్స్, మహేంద్ర సింగ్ ధోనీ(కీపర్), డేల్ స్టెయిన్, షోయబ్ అక్తర్, గ్లేన్ మెక్‌గ్రాత్, ముత్తయ్య మురళీ ధరణ్.రోహిత్, ధోనీ కాదు.. అతనే నా ఆరాధ్య క్రికెటర్: సాయి సుదర్శ్రరోహిత్, ధోనీ కాదు.. అతనే నా ఆరాధ్య క్రికెటర్: సాయి సుదర్శన్మాథ్యూ హెడెన్ ఆల్‌టైమ్ ఎలెవన్అలిస్టర్ కుక్, డేవిడ్ వార్నర్, జాక్వస్ కల్లీస్, బ్రియాన్ లారా(కెప్టెన్), విరాట్ కోహ్లీ, వీవీఎస్ లక్ష్మణ్, ఆడమ్ గిల్‌క్రిస్ట్(కీపర్), ప్యాట్ కమిన్స్, బ్రెట్‌లీ, జేమ్స్ అండర్సన్.

# మార్క్‌రమ్ మామ శతకం.. విజయం దిశగా సౌతాఫ్రికా!

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025 రసవత్తరంగా మారింది. అసాధారణ బ్యాటింగ్‌తో సౌతాఫ్రికా విజయానికి చేరువైంది. బౌలర్లు రాజ్యమేలిన వికెట్‌పై ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్(159 బంతుల్లో 11 ఫోర్లతో 102 బ్యాటింగ్) అద్భుత శతకంతో మ్యాచ్‌పై సౌతాఫ్రికా పట్టు బిగించింది. 282 పరుగుల భారీ లక్ష్యచేధనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన సౌతాఫ్రికా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 56 ఓవర్లలో 2 వికెట్లకు 213 పరుగులు చేసింది. ఎయిడెన్ మార్క్‌రమ్‌కు తోడుగా కెప్టెన్ టెంబా బవుమా(121 బంతుల్లో 5 ఫోర్లతో 65 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు అజేయంగా 143 పరుగులు జోడించారు. సౌతాఫ్రికా విజయానికి 69 పరుగుల అవసరం కాగా.. ఆస్ట్రేలియాకు 8 వికెట్లు కావాలి. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ ఒక్కడే రెండు వికెట్లు తీసాడు.తొలి రెండు రోజులు బౌలింగ్‌కు సహకరించిన పిచ్.. మూడో రోజు బ్యాటింగ్‌కు అనుకూలించింది. తొలి రెండు రోజులు 28 వికెట్లు పడగా.. మూడో రోజు నాలుగు వికెట్లు మాత్రమే పడ్డాయి. కీలకమైన నాలుగో రోజు పిచ్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఐసీసీ టైటిల్ కోసం ఎన్నో ఏళ్లు నిరీక్షిస్తున్న సౌతాఫ్రికాకు ఆ కల నెరవేరే అవకాశం వచ్చింది. అద్భుతం జరిగితే తప్పా ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఆసీస్ ఓడించలేదు.144/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్(136 బంతుల్లో 5 ఫోర్లతో 58), జోష్ హాజెల్‌వుడ్(53 బంతుల్లో 2 ఫోర్లతో17)10వ వికెట్‌కు 59 పరుగుల భాగస్వామ్యం జట్టును ఆదుకున్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో కగిసో రబడా(4/59) నాలుగు వికెట్లుతీయగా.. లుంగి ఎంగిడి(3/38) మూడు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, వియాన్ మల్డర్, ఎయిడెన్ మార్క్‌రమ్ తలో వికెట్ తీసారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు 74 పరుగుల ఆధిక్యం దక్కడంతో సౌతాఫ్రికా ముందు 282 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది.అనంతరం లక్ష్యచేధనకు దిగిన సౌతాఫ్రికాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(6)ను స్టార్క్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన వియాన్ మల్డర్‌తో కలిసి మార్క్‌రమ్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ ఇద్దరూ ఆచితూచి ఆడారు. క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని స్టార్క్ విడదీసాడు. వియన్ మల్డర్(27)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కెప్టెన్ బవుమాతో కలిసి మార్క్‌రమ్ తన జోరును కొనసాగించాడు.ఓపికగా ఆడిన మార్క్‌రమ్ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. ఈ క్రమంలో అతను 69 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు బవుమా కూడా అతనికి సహకారం అందించాడు. 83 బంతుల్లో అతను హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ కాసేపటికే మార్క్‌రమ్ 156 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. నాలుగో రోజు ఆటలో ఈ ఇద్దరూ కాసేపు బ్యాటింగ్ చేస్తే మ్యాచ్ సౌతాఫ్రికా వశం అవుతుంది.





# లార్డ్స్‌లో రికార్డు భాగస్వామ్యం.. నాలుగో స్థానంలో భారత దిగ్గజాలు..!



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో కొత్త విజేతను చూడబోతున్నాం. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా కు షాకిస్తూ మూడో సీజన్‌లో దక్షిణాఫ్రికా విజయం దిశగా సాగుతోంది. మూడో రోజు బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్ మీద సఫారీ బ్యాటర్లు ఓపికగా ఆడి జట్టను పటిష్ట స్థితిలో నిలిపారు. ఓపెనర్‌గా వచ్చిన ఎడెన్ మర్క్‌రమ్(106 నాటౌట్) సూపర్ సెంచరీతో కదం తొక్కగా.. మరో ఎండ్‌లో తెంబ బవుమా(66) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. ఆసీస్ బౌలర్లకు పరీక్ష పెట్టిన ఈ జోడీ మూడో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నెలకొల్పింది.లార్డ్స్ మైదానంలో నాలుగో ఇన్నింగ్స్‌లో మూడో అత్యధిక స్కోర్‌తో చరిత్ర సృష్టించారు మర్క్‌రమ్, బవుమా. 147 రన్స్ జోడించిన ఈ ద్వయం భారత దిగ్గజాలు వీవీఎస్ లక్ష్మణ్అజిత్ అగార్కర్‌ల పేరిట ఉన్న రికార్డును బద్ధలు కొట్టింది. 2002లో అగార్కర్, లక్ష్మణ్‌లు నాలుగో ఇన్నింగ్స్‌లో 126 పరుగులు చేశారు.లార్డ్స్‌లో రికార్డు భాగస్వామ్యం మాత్రం వెస్టిండీస్ ఆటగాళ్ల పేరిట ఉంది. లారీ గోమ్స్, గోర్డన్ గ్రీనిడ్జ్‌లు 1986లో అజేయంగా 287 రన్స్ జోడించారు. రెండో స్థానంలో ఆసీస్ క్రికెటర్లు మైఖేల్ క్లార్క్, బ్రాడ్ హడిన్ ఉన్నారు. వీళ్లు 2009లో నాలుగో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బౌలర్లను ఉతికారేస్తూ 126 రన్స్ రాబట్టారు. ఆస్ట్రేలియాకే చెందిన ఇయాన్ ఛాపెల్, రిక్ మెక్‌కొస్కర్‌లు 1975లో 119 పరుగుల భాగస్వామ్యంతో ఐదో స్థానంలో కొనసాతున్నారు.


# తొలి సెషన్‌లోనే సఫారీలకు షాక్.. బిగ్ వికెట్ తీసిన కమిన్స్..!



లార్డ్స్ మైదానంలో జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో విజయం దిశగా సాగుతున్న దక్షిణాఫ్రికాకు షాక్. నాలుగో రోజు తొలి సెషన్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వికెట్ సాధించాడు. నిన్నటి నుంచి క్రీజులో పాతుకుపోయిన తెంబ బవుమా(66)ను ఔట్ చేసి కంగరూలకు ఊరటనిచ్చాడు.బవుమా డిఫెన్స్ చేద్దామనుకున్న బంతి బంతి ఎడ్జ్ తీసుకోగా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ ఒడుపుగా అందుకున్నాడు. దాంతో, మూడో వికెట్147 పరుగుల భాగస్వామానికి తెరపడింది. ప్రస్తుతం సెంచరీ హీరో మర్క్‌రమ్(106 నాటౌట్)కు జతగా ట్రిస్టన్ స్టబ్స్ క్రీజులో ఉన్నాడు. ఇంకా దక్షిణాఫ్రికా చరిత్రాత్మక విజయానికి 64 పరుగులు అవసరం.తొలి రోజు నుంచి ఆధిపత్యం చేతులు మారుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో దక్షిణాఫ్రికా విజయానికి చేరువలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 207కే ఆలౌట్ చేసిన సఫారీ జట్టు.. 282 పరుగుల ఛేదనలో అదరగొడుతోంది. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్(106 నాటౌట్) చిరస్మరణీయ సెంచరీ బాదగా.. గాయంతో బాధపడుతూనే తెంబ బవుమా(66) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మూడో రోజు టీ సెషన్ తర్వాత ఆసీస్ బౌలర్లను విసిగిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారిద్దరూ.కచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ లక్ష్యాన్ని కరిగించింది జోడీ. మరికాసేపట్లో మూడో రోజు ఆట ముగుస్తుందనగా హేజిల్‌వుడ్ ఓవర్లో బౌండరీతో మర్క్‌రమ్ శతకం సాధించాడు. దాంతో, 214 పరుగులతో రోజును ముగించింది సఫారీ జట్టు. నాలుగో రోజు విజయానికి 69 పరుగులు అవసరం కాగా.. తొలి సెషన్‌లో మ్యాచ్ ముగించాలనుకున్నారు మర్క్‌రమ్, బవుమా. కానీ.. రెండో రోజు 6 వికెట్లతో నిప్పులు చెరిగిన కమిన్స్.. తన రెండో ఓవర్లోనే బవుమాను ఔట్ చేసి దక్షిణాఫ్రికాకు షాకిచ్చాడు.

# ఇక నుంచి ఆ క్యాచ్‌లపై నిషేధం.. బౌండరీ క్యాచ్ రూల్‌ను మార్చిన ఐసీసీ

క్రికెట్ నిబంధనల్లో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) మరో కీలక మార్పు చేసింది. బన్నీ హాప్ క్యాచ్‌లపై నిషేధం విధించింది. ఈ మార్పుతో బౌండరీ లైన్‌పై అందుకునే క్యాచ్‌లపై మరింత స్పష్టతను ఇచ్చింది. ఇక బౌండరీపై క్యాచ్‌లు అందుకునే ఫీల్డర్లు.. బయట ఒకసారి మాత్రమే బంతిని తాకాలి. రెండోసారి తాకితే సిక్సర్‌గా పరగణిస్తారు.గతంలో బౌండరీ బయట గాల్లో ఉంటూ బంతిని ఒకటి కంటే ఎక్కువ సార్లు తాకి అందుకున్న




ఔటిచ్చేవారు. కానీ ఇప్పుడు ఈ రూల్‌ను సవరించారు. బౌండరీ బయట గాల్లో ఒకసారి మాత్రమే బంతిని తాకాలి. మరోసారి తాకితే సిక్సర్‌గా ఇస్తారు. ఈ రూల్ రిలే క్యాచ్‌లకు కూడా వర్తిస్తుంది. అంటే ఓ ఫీల్డర్ బౌండరీ బయట బంతిని గాల్లో నుంచి లోపల ఉన్న ఫీల్డర్‌కు అంద జేసినా.. అతను పూర్తిగా గ్రౌండ్‌లోనే ఉండాలి. లేకుంటే ఇది కూడా బౌండరీ అవుతుంది.చరిత్ర సృష్టించిన మార్క్‌రమ్ మామ.. తొలి ఆటగాడిగా..!చరిత్ర సృష్టించిన మార్క్‌రమ్ మామ.. తొలి ఆటగాడిగా..!ఆస్ట్రేలియా టీ20 ఫ్రాంచైజీ టోర్నీ బిగ్ బాష్ లీగ్‌లో మైకేల్ నెసర్ అందుకున్న ఓ క్యాచ్ తీవ్ర వివాదాస్పదమైంది. బౌండరీ బయట మైకేల్ నెసర్.. రెండు సార్లు బంతిని తాకి క్యాచ్‌ను పూర్తి చేశాడు. పాత రూల్స్ ప్రకారం అది ఔట్ అయినా.. ఇక నుంచి అలాంటి క్యాచ్‌లు బౌండరీగా మారుతాయి. మైకేల్ నెసర్ అందుకున్న ఈ క్యాచ్‌పై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అంటూ చాలా మంది అభిప్రాయపడ్డారు. దాంతో ఈ రూల్‌ను ఐసీసీ సవరించింది. ఈ నయా రూల్.. మేరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ రూల్ బుక్‌లో అక్టోబర్ 2026లో అధికారికంగా చేర్చనున్నారు. డబ్ల్యూటీసీ 2025-27లో భాగంగా జూన్ 17 నుంచి బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరిగే మ్యాచ్‌తో ఈ రూల్‌ను అమలు చేయనున్నారు.

# ఉదయాన్నే రాగి జావ తాగితే అంతులేని శక్తి మీ సొంతం!



రాగి (ఫింగర్ మిల్లెట్) అనేది అనేక పోషకాలు కలిగిన ధాన్యం. రాగి జావ అనేది తెలుగునాట ముఖ్యమైన ఆరోగ్యకరమైన పానీయం. దీనిలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రాగిలో ముఖ్యంగా క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్లు, ఆహార ఫైబర్, విటమిన్‌లు (ః1, ః2) లకు సమృద్ధిగా ఉంటాయి. రాగిని జావ రూపంలో తీసుకుంటే, మన శరీరానికి పుష్కల పోషకాలు అందుతాయి. రాగి జావ తాగడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. 1. ఎముకల బలం రాగిలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. క్యాల్షియం మన ఎముకలకు ముఖ్యమైన మూలకం. కాబట్టి, రాగి జావ పిత్తశూల సమస్యలు, బలహీనమైన ఎముకలు ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులకు ఎముకల బలం కోసం రాగి జావ చాలా మంచిది. 'డీ మార్ట్, స్టార్ బజార్.. ఎందులో ధరలు తక్కువా..!" 2. ఇన్ఫెక్షన్ల నిరోధం రాగిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్స్ శరీరంలో ప్రమాదకరమైన ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచి, అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. 3. జీర్ణశక్తి పెంపు రాగి జావలో ఉండే అధిక ఫైబర్ పదార్థం జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేయడంలో సహాయపడుతుంది. రోజూ రాగి జావ తాగడం వలన జీర్ణాశయ సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. 4. డయాబెటిస్ నియంత్రణ రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్తిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా రాగి జావను చక్కని ఆహారంగా పరిగణించవచ్చు. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "ఏపీలో ఉచిత గ్యాస్ సిలెండర్లు అప్పటి నుంచే-షరతులివే-మంత్రి ప్రకటన..!" 5. బరువు తగ్గడం రాగిలో ఉండే ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండటం వలన ఆకలి నియంత్రణలో సహాయపడుతుంది. ఇది కడుపు నిండిన భావన కలిగిస్తుండటం వలన, ఎక్కువకాలం ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల, ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి 5 6. రక్తహీనత నివారణ రాగిలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడంలో ఎంతో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనతకు గురయ్యే వారు ఈ రాగి జావను తీసుకోవడం ద్వారా ఐరన్ తక్కువతనాన్ని అధిగమించవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 7. చర్మ ఆరోగ్యం రాగిలో ఉండే మెథియోనిన్ అనే ఆమినో ఆమ్లం చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది చర్మానికి కావాల్సిన పోషకాలను అందించి, చర్మం మృదువుగా మరియు ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తుంది. 8. శరీరానికి తక్షణ శక్తి రాగి జావ తాగడం వలన శరీరానికి తక్షణ శక్తి అందుతుంది. రాగిలో గ్లూకోజ్ అందుబాటులో ఉండటం వలన ఇది శరీరానికి త్వరగా జీర్ణమై, శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం తాగినప్పుడు ఇది ఆ రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. 9. హృదయ ఆరోగ్యం రాగి జావలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె సమస్యలకు కారణమవుతుంది. రాగి జావ తాగడం వలన హృదయ సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చు. 10. మానసిక ప్రశాంత రాగి జావలో ట్రిప్టోఫాన్ అనే ఎసెన్షియల్ ఆమినో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది మానసిక ప్రశాంతతను మరియు సంతృప్తిని కలిగిస్తుంది. కాబట్టి, రాగి జావ తరచుగా తీసుకుంటే ఒత్తిడి, మనోవ్యాధులను తగ్గించుకోవచ్చు. తయారుచేసే విధానం రాగి జావను తయారుచేయడం చాలా సులభం. ముందుగా రాగి పిండిని నీటిలో కలిపి, మరిగించడం అవసరం. ఈ మిశ్రమాన్ని బాగా మరిగించాక, చిటికెడు ఉప్పు లేదా బెల్లం కలిపి తీసుకోవచ్చు. కొందరు దీనిలో పాలు, బాదం పప్పు కూడా కలిపి రుచిగా తీసుకుంటారు. రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. ఇది ఆరోగ్యానికి సహాయపడటమే కాకుండా, శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తుంది. రాగి వంటి సంప్రదాయ ఆహార పదార్థాలు మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో ముఖ్యమైనవి. ఈ కారణంగా రాగి జావను మన ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని కొనసాగించవచ్చు

# ప్రతి రోజూ జొన్న రొట్టెలు తింటున్నారా?.. అయితే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!


జొన్నలు లేదా సొర్గమ్ అనేది ఒక పౌష్టిక ధాన్యం, జొన్న రొట్టెలు తెలుగునాట సంప్రదాయ ఆహార పదార్థాలలో ఒకటి. ఇది పూర్వకాలం నుండి మన ఆహారంలో ముఖ్యమైన భాగంగా ఉంది. జొన్నలలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, మరియు ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి, శరీరానికి ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందిస్తాయి. జొన్న రొట్టెలు రోజూ తినడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. 1. శరీరానికి శక్తి జొన్న రొట్టెలు అధిక పౌష్టిక విలువలను కలిగి ఉంటాయి. ఇవి కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు ఎక్కువగా కలిగి ఉండడం వలన శరీరానికి ఇంధనం అందించి, శక్తిని నిలుపుకొంటాయి. రోజూ ఉదయాన్నే జొన్న రొట్టెలు తినడం వలన శరీరానికి అవసరమైన శక్తిని అందించి, చురుకుదనాన్ని కలిగిస్తాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" 2. జీర్ణవ్యవస్థకు మేలు జొన్నలలో అధికంగా ఉండే డైట్ ఫైబర్ జీర్ణవ్యవస్థను క్రమబద్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, పేగు సంరక్షణను మెరుగుపరుస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తినడం వలన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. జొన్న రొట్టెలు తీసుకోవడం వలన జీర్ణం సులభంగా జరుగుతుంది. 3. బరువు తగ్గడంలో సహాయం జొన్న రొట్టెలు తినడం వలన బరువు తగ్గేందుకు సహాయపడవచ్చు. వీటిలో ఉండే పీచు (ఫైబర్) మరియు ప్రోటీన్ ఎక్కువ ఉండడం వలన, ఆకలి త్వరగా వేయదు. ఇది చాలా కాలం కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అధిక కొలెస్ట్రాల్ తగ్గించి, అనవసరమైన కేలరీలను తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు జొన్న రొట్టెలను తమ ఆహారంలో భాగం చేసుకోవచ్చు. 4. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ జొన్నల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, కాబట్టి ఈ రొట్టెలు తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. జొన్న రొట్టెలు తినడం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించి, మధుమేహం రాకుండా చూసుకోవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 5. హృదయ ఆరోగ్యం జొన్న రొట్టెలు హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ఇవి గుండె రోగాలను దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జొన్న రొట్టెలు తినడం మంచిదని సూచించబడింది. 6. రక్తహీనతను తగ్గిస్తుంది జొన్నలు అధికంగా విటమిన్లు, ఖనిజాలు కలిగి ఉంటాయి. ముఖ్యంగా, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ః వంటి విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి. ఇవి శరీరంలో రక్తహీనతను (అనీమియా) తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. " కిర్రాక్ ఆర్పీకి జబర్దస్త్ నటుడు కౌంటర్.. రోజాకు మద్దతుగా కామెంట్స్ " 7. ఎముకల బలం



జొన్నల్లో ఉన్న మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. ఎముకల సంబంధిత వ్యాధులు మరియు నాజుకుతనం సమస్యలను తగ్గించడానికి జొన్న రొట్టెలు మంచి ఆహారం. దీన్ని రోజూ తినడం వలన ఎముకలు బలంగా ఉంటాయి, ముఖ్యంగా వృద్ధులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. 8. కాన్సర్ నిరోధకత జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని నిరోధించడంలో సహాయపడతాయి. జొన్నలలో పొలీఫినాల్స్ అనే పదార్థం ఉండి, ఇది శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ శరీరానికి హాని చేసేవి కాబట్టి, జొన్నలు తీసుకోవడం వలన ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. 9. రోగనిరోధక వ్యవస్థ బలోపేతం జొన్నల్లో ఉండే విటమిన్ సి మరియు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇది శరీరంలో వ్యాధి కారకులను ఎదుర్కొనే శక్తిని పెంచుతుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండటంతో, శరీరం అనేక వ్యాధులను సులభంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది. 10. మానసిక ప్రశాంతత జొన్నల్లో ఉండే ఫైబర్ మరియు ప్రోటీన్లు నెమ్మదిగా జీర్ణమవుతూ, మెదడుకు అవసరమైన శక్తిని అందిస్తాయి. దీనివల్ల మానసిక ప్రశాంతత కలిగించి, ఉత్కంఠ, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ జొన్న రొట్టెలు తినడం వలన మెదడుకు సరైన ఆహారం అంది, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. జొన్న రొట్టెలు మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పౌష్టిక విలువలను అందించడమే కాకుండా, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం, బరువు తగ్గించడం, గుండె ఆరోగ్యం, ఎముకల బలం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. సంప్రదాయ ఆహారంలో భాగమైన జొన్న రొట్టెలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

# పుచ్చ గింజలు పారేస్తున్నారా? ఇవి తెలిస్తే తెచ్చుకుని మరీ తింటారు!


ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఇటీవల ఆరోగ్యం పైన చాలామందికి అవేర్నెస్ వచ్చింది. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది తెలుసుకొని మరీ జాగ్రత్త పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు, శరీరానికి అన్ని పోషకాలు అందాలని భావించేవారు కొన్ని రకాల గింజలను తింటే ప్రయోజనం ఉంటుందని గుర్తించారు. గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు, పుచ్చ గింజలు, ఫ్లాక్స్ సీడ్స్ ఇలా రకరకాల గింజలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని గుర్తించారు. పుచ్చ గింజల్లో పోషకాలు ఫుల్ ఇక గింజలలో విశేషమైన పోషకాలు ఉన్న పుచ్చగింజలు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది పుచ్చకాయలను తిని పుచ్చగింజలను మాత్రం పారేస్తారు. అయితే పుచ్చగింజల్లో బోలెడు పోషకాలు ఉంటాయని అవి మనకు కావలసిన ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలుసుకోవలసిన అవసరం ఉంది. పుచ్చకాయ గింజల్లో విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, కాపర్, మాంగనీస్ సమృద్ధిగా ఉంటాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" పుచ్చ గింజలతో గొప్ప ఆరోగ్య ప్రయోజనాలు పుచ్చగింజలలో ఉండే అమైనో యాసిడ్ లు రక్తనాళాలను వెడల్పు చేసి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తాయి. పుచ్చ గింజలు మనకు గుండె జబ్బులు రాకుండా నిరోధిస్తాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. పుచ్చగింజల్లో ఉండే మోనోసాచ్యురేటెడ్, పాలి అన్సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. పుచ్చ గింజలతో పురుషులలో వీర్య కణాల వృద్ధి పుచ్చగింజలలో ఉండే లైకోపీన్ పురుషులలో వీర్యకణాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలు స్పెర్మ్ కౌంటును పెంచి, స్పెర్మ్ నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి. పురుషుల సంతాన ఉత్పత్తికి ఇవి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కండరాలు బలోపేతం అవుతాయి. ఇవి కండరాల నొప్పులను గణనీయంగా తగ్గిస్తాయి. పుచ్చ గింజలు మన మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. : ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । బరువు తగ్గేందుకు పుచ్చ గింజలు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడతాయి. మన జ్ఞాపక శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి పుచ్చ గింజలు ఎంతగానో దోహదం చేస్తాయి. బరువు తగ్గడానికి కూడా పుచ్చ గింజలు దోహదం చేస్తాయి. పుచ్చగింజలలో లభించే మెగ్నీషియం జీవక్రియకు సంబంధించిన శక్తి ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషించి మన జీవక్రియను మెరుగుపరుస్తుంది. పుచ్చ గింజలలో చాలా తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పోషకాహారం అని చెప్పాలి.



# ఇంట్లో ఈ మొక్కలుంటే..అందానికి అందం, ఆరోగ్యానికి ఆరోగ్యం

ఇంట్లో పెంచుకునే మొక్కలు అందానికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. కొన్ని మొక్కలు గాలిని శుద్ధి చేస్తాయి, ఒత్తిడిని తగ్గిస్తాయి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని మొక్కలు: స్నేక్ ప్లాంట్: ఈ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది చాలా తక్కువ నీరు అవసరమైన మొక్క కాబట్టి, దీనిని పెంచడం చాలా సులభం. అలోవెరా: అలోవెరా మొక్క చర్మ సంరక్షణకు చాలా ఉపయోగపడుతుంది. ఇది గాయాలు మానేయడానికి, చర్మం మంట తగ్గించడానికి సహాయపడుతుంది. తులసి: తులసి మొక్క ఆయుర్వేదంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. "తెలంగాణ ఐఏఎస్ అధికారికి ఏపీలో తొలి పోస్టింగ్-ఎక్కడో తెలుసా ?" స్పైడర్ ప్లాంట్: స్పైడర్ ప్లాంట్ గాలిని శుద్ధి చేయడంతో పాటు, వాతావరణాన్ని తేమగా ఉంచుతుంది. ఇది చాలా తక్కువ కాంతిలో కూడా బాగా పెరుగుతుంది. పీస్ లిల్లీ: పీస్ లిల్లీ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్, ట్రైక్లోరోఎథిలిన్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది నిద్రను ప్రేరేపించడానికి కూడా సహాయపడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలు: మొక్కలను చూడడం, వాటిని తాకడం మనసును ప్రశాంతంగా ఉంచుతుంది.మొక్కలను పెంచడం ఒక రకమైన కళ. ఇది మనలోని క్రియేటివిటీని పెంపొందిస్తుంది. మొక్కలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఇది గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.మొక్కలు ఎంచుకునేటప్పుడు ఈ కారణాలను పరిగణనలోకి తీసుకోండి. కొన్ని మొక్కలు ఎక్కువ కాంతిని ఇష్టపడతాయి, మరికొన్ని తక్కువ కాంతిలో బాగా పెరుగుతాయి.కొన్ని మొక్కలకు ఎక్కువ నీరు అవసరం, మరికొన్ని తక్కువ నీరు అవసరం.మీ ఇంటి అలంకరణ: మీ ఇంటి అలంకరణకు తగిన మొక్కలను ఎంచుకోండి. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । ముఖ్యమైన విషయం: మొక్కలను ఎంచుకునేటప్పుడు, అవి విషపూరితమైనవో కావో తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా పిల్లలు లేదా పెంపుడు జంతువులు ఉన్న ఇళ్లలో విషపూరితమైన మొక్కలను పెంచకూడదు. చిట్కాలు: మొక్కలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచండి.మొక్కలకు తగినంత నీరు మరియు ఎరువులు అందించండి.మొక్కలను క్రమం తప్పకుండా కత్తిరించండి. మీ ఇంటిని ప్రకృతి అందంతో నింపడానికి మరియు ఆరోగ్యంగా ఉండడానికి మొక్కలు పెంచడం చాలా మంచి మార్గం.






# 'ఐకాన్' మూవీ సంగతేంటి? కచ్చితంగా ఉంటుందా?




: 'ఐకాన్' ప్రాజెక్ట్ గుర్తుందా? అల్లు అర్జున్ హీరోగా ఆ సినిమాను వేణు శ్రీరామ్ తెరకెక్కించాలని అనుకున్నారు. స్క్రిప్ట్ వర్క్ కూడా చేశారు. భారీ బడ్జెట్ తో దిల్ రాజు సినిమాను నిర్మించేందుకు సిద్ధమయ్యారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా నిర్వహించారు. కానీ ఆ సినిమా మాత్రం ఇప్పటికీ పట్టాలెక్కలేదు. ఎలాంటి అప్డేట్ కూడా లేదు. ముఖ్యంగా.. వేణు శ్రీరామ్ వకీల్ సాబ్ కోసం పవన్ కళ్యాణ్ నుంచి కాల్ రావడంతో అటు వెళ్లిపోయారు. ఆ తర్వాత ఐకాన్ మూవీ చేస్తారని అంతా అనుకున్నారు. కానీ ఈ లోపు సుకుమార్ తో పుష్ప సిరీస్ చిత్రాలకు గాను బన్నీ బిజీ అయిపోయారు. ఇప్పుడు అట్లీతో భారీ బడ్జెట్ తో రానున్న పాన్ ఇండియా మూవీకి గాను వర్క్ చేస్తున్నారు. మరోవైపు, వేణు శ్రీరామ్.. ఇప్పుడు యంగ్ హీరో నితిన్ తో తమ్ముడు మూవీ చేశారు. దిల్ రాజు నిర్మించిన ఆ సినిమా.. జులై 4వ తేదీన వరల్డ్ వైడ్ గా విడుదల కానుంది. అయితే ఐకాన్ కథతోనే తమ్ముడు తెరకెక్కించారనే సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగింది. ఆ విషయంపై ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో వేణు శ్రీ రామ్ రెస్పాండ్ అయ్యారు. వకీల్ సాబ్ తర్వాత తాను ఐకాన్ స్క్రిప్టుపై వర్క్ చేశానని తెలిపారు. ఆ తర్వాత తమ్ముడు కథ రాశానని అన్నారు. ఆ స్టోరీని కొందరు హీరోలకు చెబితే.. నటించేందుకు నో చెప్పారని, నితిన్ మాత్రం కథను అర్థం చేసుకుని పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని పేర్కొన్నారు. స్క్రీన్ ప్లే కొత్తగా ఉంటుందని, ఐకాన్- తమ్ముడు వేర్వేరు కథలుగా చెప్పారు. దీంతో రూమర్స్ కు చెక్ పెట్టినట్టైంది. అదే సమయంలో ఐకాన్ స్క్రిప్ట్ ఇంకా అలాగే ఉందని.. వదిలేయలేదని క్లియర్ గా తెలుస్తోంది. ఐకాన్‌లో ప్రధాన పాత్ర పోషించడానికి సరైన నటుడి కోసం నిర్మాణ సంస్థ వెతుకుతోందని జోరుగా ప్రచారం సాగుతోంది. ఆ తర్వాత మళ్ళీ ప్రాజెక్ట్ ను అనౌన్స్ చేస్తారని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. అయితే ఐకాన్ టైటిల్ ను దిల్ రాజు ఎప్పుడో రిజిస్టర్ చేసుకోగా.. దాన్ని ఇప్పుడు అల్లు అర్జున్ మూవీ కోసం అట్లీ యూజ్ చేస్తారని కొద్ది రోజులుగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. కానీ ఇప్పుడు వేణు శ్రీరామ్ ఆన్సర్ తో అవి కూడా రూమర్సేనని అర్థమవుతోంది. మరి ఐకాన్ లో ఎవరు నటిస్తారో.. సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందో అంతా వేచి చూడాలి.



# డైరెక్టర్ గా మారనున్న హీరోయిన్?


టాలీవుడ్ ఆడియన్స్ ను కట్టిపడేసిన హీరోయిన్లలో చందమామ కాజల్ కూడా ఒకరు. స్క్రీన్ పై ట్రెండీ గా కనిపించడంతో పాటూ హీరోల పక్కన మాస్ స్టెప్పులేస్తూ తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన కాజల్ కేవలం సినిమాలే కాకుండా వెబ్‌సిరీస్‌లు, స్పెషల్ సాంగ్స్ కూడా చేస్తూ తనదైన గుర్తింపు తెచ్చుకుంది. పాన్ ఇండియన్ హీరోయిన్ గాపేరు తెచ్చుకున్న కాజల్, తెలుగు సినిమాల్లో నటించి బాగా పాపులర్ అయింది.మొదట్లో గ్లామరస్ పాత్రల్లో నటించినా, ఆ తర్వాత మగధీర, చందమామ లాంటి సినిమాల్లో మంచి పాత్రలు చేసి మెప్పించిన కాజల్, ఆ తర్వాత తమిళంలో అందాల ఆరబోతకే ఎక్కువగా పరిమితమైంది. మధ్యలో ఒకటి రెండు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసినా అవి ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. 2020లో గౌతమ్ కిచ్లుని పెళ్లి చేసుకుని మధ్యలో కొన్నాళ్ల పాటూ కాజల్ ఇండస్ట్రీకి దూరమైంది. బాబు పుట్టాక మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చిన కాజల్, ప్రస్తుతం కమల్ హాసన్ చేస్తున్న ఇండియన్3లో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. దీంతో పాటూ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా వస్తున్న మైథలాజికల్ మూవీ కన్నప్పలో పార్వతీదేవిగా నటించింది. ఇవి కాకుండా కాజల్ చేతిలో కొత్త అవకాశాలేమీ లేవు. ఓ వైపు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తూ, మరోవైపు సొంత బిజినెస్ లతో కూడా కాజల్ బిజీగా ఉంది. అయితే సినిమాల పరంగా తనకు ఛాన్సులు తక్కువైన నేపథ్యంలో మళ్లీ అవకాశాలను దక్కించుకోవాలనే ఆలోచనతో కాజల్ ఓ నిర్ణయానికి



వచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే కాజల్ మెగాఫోన్ ను పట్టి డైరెక్టర్ గా సినిమా చేయాలని చూస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ప్రైమ్ టైమ్ లోకి రావాలనే ఆలోచనతో స్వీయ దర్శకత్వంలో హీరోయిన్ గా సినిమా చేయాలని చూస్తోందట. బాలీవుడ్ లో కమర్షియల్ అంశాలతో ఓ సినిమాను తెరకెక్కించడానికి కాజల్ సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఆల్రెడీ కెరీర్లో స్టార్ స్టేటస్ ను ఎంజాయ్ చేసిన కాజల్ ఇప్పుడు వచ్చిన ఆఫర్లను చేసుకుంటూ, వ్యాపారాలను చేసుకోకుండా అనవసరంగా డైరెక్టర్ గా మారి రిస్క్ చేయడం ఎందుకని ఆమె ఫ్యాన్స్ భావిస్తున్నారు. మరి కాజల్ మనసులో ఏముందో చూడాలి.

# ఆ సినిమాలపై కింగ్ డమ్ ఎఫెక్ట్!

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ.. ఇప్పుడు సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. లైగర్, ఫ్యామిలీ స్టార్ సినిమాలతో నిరాశపరిచిన ఆయన.. ఇప్పుడు కింగ్ డమ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. పీరియాడిక్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఆ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కానున్న ఆ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్నారు. అయితే ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్నా.. కింగ్ డమ్ వాయిదా పడింది. మే 30వ తేదీ నుంచి జులై 4కి వాయిదా వేశారు మేకర్స్. ఇప్పుడు ఆ తేదీకి యంగ్ హీరో నితిన్ తమ్ముడు మూవీతో రానున్నారు. ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. దీంతో విజయ్ మూవీ మరోసారి వెనక్కి వెళ్లడం ఖాయమైనట్లే. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఇంకా బ్యాలెన్స్ ఉండడం వల్ల కింగ్ డమ్ లేట్ అవుతుందని తెలుస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఇంకా రీరికార్డింగ్ వర్క్ ను పూర్తి చేయలేదని సమాచారం. ఈ మంత్ ఎండింగ్ కల్లా కంప్లీట్ చేస్తారని టాక్. అలా అనుకున్నట్లు జరిగితే.. జూలై 25వ తేదీన కింగ్ డిమ్ రిలీజ్ చేస్తారని వినికిడి. త్వరలో అధికారికంగా కొత్త విడుదల తేదీని మేకర్స్



ప్రకటించనున్నారట. అయితే కింగ్ డమ్.. మేకర్స్ కొన్ని సీన్స్ ను రీషూట్ చేశారని కొద్ది రోజుల క్రితం టాక్ వినిపించింది. దీంతో విజయ్.. ఇంకా ఇప్పటి వరకు ఆ లుక్ లోనే ఉన్నారుదాని వల్ల ఆయన అప్ కమింగ్ సినిమాలపై ఎఫెక్ట్ పడినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ప్రస్తుతం విజయ్ లైనప్ లో కింగ్ డమ్ కాకుండా.. రాహుల్ సాంకృత్యాన్, రవి కిరణ్ కోలాతో చేయాల్సిన సినిమాలు ఉన్నాయి. ఏప్రిల్ లో కింగ్ డమ్ ను పూర్తి చేసిన విజయ్.. మే లో సాంకృత్యాన్ తీసే సినిమా సెట్స్ లో చేరాలని అనుకున్నారట. కానీ కింగ్ డమ్ లుక్ ను మెయింటైన్ చేయడం వల్ల అది సాధ్యపడలేదు. దీంతో జూన్ కు వాయిదా వేశారని టాక్. ఇప్పుడు కింగ్ డమ్ తో పాటు రాహుల్ సాంకృత్యాన్ సినిమాలు లేట్ అవ్వడం వల్ల రవి కిరణ్ కోలా దర్శకత్వం వహించే రౌడీ జనార్ధన్ కూడా ఆలస్యం కానుంది. మొత్తానికి కింగ్ డమ్ ఎఫెక్ట్.. విజయ్ రెండు సినిమాలపై పడిందని చెప్పాలి.

# చిరు-అనిల్ మూవీ... ఆ రెండు ఫుల్‌గా ఉంటాయట!



మెగాస్టార్ చిరంజీవి ఇప్పటికే చేసిన విశ్వంభర సినిమా కంటే ప్రస్తుతం చేస్తున్న అనిల్ రావిపూడి సినిమాపైనే అంచనాలు భారీగా ఉన్నాయి. విశ్వంభర సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభం కాకముందు నుండే దర్శకుడు అనిల్ రావిపూడి ప్రమోషన్ షురూ చేశాడు. సినిమా షూటింగ్ ప్రారంభించిన తర్వాత అంచనాలు రోజు రోజుకు పెరుగుతూ పోతున్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా నయనతార నటిస్తున్న విషయం తెల్సిందే.అనిల్ రావిపూడి గత చిత్రం సంక్రాంతికి వస్తున్నాం విజయంలో కీలక పాత్ర పోషించింది ఏంటి అంటే అంతా ఠక్కున చెప్పే విషయం కామెడీ. ఆ సినిమా మాత్రమే కాకుండా అనిల్ రావిపూడి గతంలో వచ్చిన సినిమాల్లోనూ ఎక్కువ శాతం కామెడీ ఉంటుంది. ఒక్క భగవంత్ కేసరి మినహా మిగిలిన సినిమాల్లో ఎక్కువ శాతం కామెడీ ఉంటుంది. ఇక చిరంజీవి సినిమాలోనూ మాస్ మసాలా కామెడీ ఉంటుందని సమాచారం అందుతోంది. అంతే కాకుండా చిరంజీవి వింటేజ్ యాక్టింగ్, వింటేజ్ కామెడీ సీన్స్‌ను ప్రేక్షకులు చూడబోతున్నారని మేకర్స్ చాలా నమ్మకంగా చెబుతున్నారు. చిరంజీవి - అనిల్ రావిపూడి కాంబో మూవీని కేవలం కామెడీకి పరిమితం చేయకుండా ఆకట్టుకునే ఫ్యామిలీ ఎమోషన్స్‌ను చూపించబోతున్నారు. సాధారణంగా ఎమోషన్స్ ఎక్కువ అయితే కామెడీ ఉన్నా భారంగా అనిపిస్తుంది. అందుకే దర్శకుడు అనిల్ రావిపూడి కామెడీతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్‌ను బ్యాలన్స్ చేస్తూ స్క్రీన్‌ప్లే రాసుకున్నట్లు తెలుస్తోంది. ఎమోషన్స్‌తో కాస్త స్క్రీన్ ప్లే భారంగా సాగుతుంది అనుకున్న సమయంలో కామెడీ సీన్స్ వస్తాయట. నేపథ్యంలో తమిళ్‌లోనూ ఈ సినిమాకు బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే అనిల్ రావిపూడి సినిమాలు కేవలం తెలుగులో మాత్రమే విడుదల అవుతూ ఉంటాయి. మరి ఈసారి ఆ సెంటిమెంట్‌ను బ్రేక్ చేసి ఇతర భాషల్లో కూడా విడుదల చేస్తారా అనేది చూడాలి. ఈ సినిమాకు భీమ్స్ సంగీతాన్ని అందిస్తున్నాడు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మెగాస్టార్ సినిమాలోని పాటలు సైతం అదే స్థాయిలో ఉండే విధంగా భీమ్స్ కసితో వర్క్ చేస్తున్నాడని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమాను సాహు గారపాటితో కలిసి నిహారిక కొణిదెల నిర్మిస్తున్న విషయం తెల్సిందే. అతి త్వరలోనే సినిమా నుంచి కీలక అప్డేట్ రాబోతుందని సమాచారం అందుతోంది.

# దర్శకుడి పెళ్లికి హీరో నితిన్ కారణం..!

నితిన్ హీరోగా రూపొందిన 'తమ్ముడు' సినిమా విడుదలకు సిద్ధం అయింది. జులై 4న విడుదల కాబోతున్న తమ్ముడు సినిమాలో హీరోయిన్స్‌గా సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మలు నటించారు. వకీల్ సాబ్ ఫేం వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. ఇక ఈ సినిమాతో సీనియర్ హీరోయిన్ లయ రీ ఎంట్రీ ఇస్తున్న విషయం తెల్సిందే. 20 ఏళ్ల తర్వాత లయ ఈ సినిమాలో నటించింది. నితిన్‌కి అక్క పాత్రలో లయ కనిపించింది. టైటిల్‌ను చూస్తూ ఉంటే సినిమా మొత్తం కథ ఆమె చుట్టూ తిరిగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. హీరోయిన్‌గా లయ చాలా సినిమాల్లో నటించింది, నటిగా మంచి ఫేమ్ ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుని విదేశాలకు వెళ్లింది. పిల్లలు పెద్దవాళ్ళు అయిన తర్వాత లయ తిరిగి సినిమాల్లో రీ ఎంట్రీకి సిద్ధం అయింది. తమ్ముడు సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమోషన్స్ కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఇటీవల సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ ఈవెంట్‌లో దర్శకుడు వేణు శ్రీరామ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నితిన్‌తో చాలా కాలం క్రితమే సినిమా చేయాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల సెట్ కాలేదు అన్నాడు. నితిన్ వంటి హీరోలు ఇండస్ట్రీలో చాలా అరుదుగా ఉంటారు. సాధారణంగా హీరోలకు ఇన్‌సెక్యూర్ ఫీలింగ్ ఉంటుంది. కానీ నితిన్‌లో మాత్రం అది ఏమాత్రం కనిపించదు. ఆయన ఎప్పుడూ అభద్రతా భావంతో కనిపించ లేదు. ఆయన ఎప్పుడు చాలా ఓపెన్‌గా ఉంటారు అని వేణు శ్రీరామ్ అన్నారు. కచ్చితంగా ఉంటుందా? సినిమా మేకింగ్ విషయంలోనే కాకుండా ప్రతి విషయంలోనూ నితిన్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఆయన ఇచ్చిన ఫ్రీడం కారణంగా తమ్ముడు సినిమాను అద్భుతంగా తీశామని చెప్పుకొచ్చాడు. ఇక నితిన్ సినిమా కోసం తాను గతంలో రచయితగా పని చేసే సమయంలో ఒక అమ్మాయితో పరిచయం అయ్యి, ఆమెను పెళ్లి చేసుకున్నాను అన్నాడు. తన వ్యక్తిగత జీవితంలో నితిన్ చాలా ముఖ్యమైన వ్యక్తి అని చెప్పకనే చెప్పాడు. కాలంగా సెట్స్ పై ఉంది. కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చిన తమ్ముడు ఎట్టకేలకు పూర్తి అయ్యి విడుదలకు సిద్ధం అయింది. నితిన్ ఈ మధ్య కాలంలో చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అందుకే ఈ సినిమాపై ఆయనతో పాటు ఆయన అభిమానులు నమ్మకం పెట్టుకుని వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా సక్సెస్ అవుతుంది అనేందుకు చాలా కారణాలు కనిపిస్తున్నాయి. అందులో ముఖ్యమైనది ఒక మంచి కమర్షియల్ సబ్జెక్ట్‌తో ఈ సినిమాను రూపొందించారు. అంతే కాకుండా ఈ సినిమాకు దిల్ రాజు నిర్మాత కావడం వల్ల కూడా అంచనాలు పెరిగాయి. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ తమ్ముడు సినిమా ఎలాంటి ఫలితాన్ని చవిచూస్తుంది అనేది తెలియాలి అంటే జులై 4 వరకు వెయిట్ చేయాల్సిందే.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**